# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 12 సంచిక 211 విశాఖపట్నం ఆదివారం 18 ఏప్రిల్ 2021 8 పేజీలు వెల : 5.00



మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
మార్కెటింగ్ మేనేజర్ కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు:
6300015804, 8886911944


## ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్‌కు జగన్ లేఖ



తాడేపల్లి,ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌కు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం లేఖ రాశారు. వంశధార నదిపై నేరడి బ్యారేజ్ నిర్మాణంలో ఒడిశా ప్రభుత్వం సహకారం కోరుతూ ముఖ్యమంత్రి ఈ లేఖ రాశారు. నేరడి బ్యారేజీ నిర్మాణ విషయంలో ఒడిశాతో సంప్రదింపులకు తాము సిద్ధమని లేఖలో పేర్కొన్నారు.దీనికి సంబంధించి చర్చించేందుకు ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ సహాయం కోరారు. నేరడి బ్యారేజ్ నిర్మాణంతో ఒడిశా రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. దీనివల్ల ఏపీలోని శ్రీకాకుళం జిల్లా రైతులకు, ఒడిశాలోని గణపతి జిల్లా రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని లేఖలో తెలిపారు. సముద్రంలోకి వృథాగా పోయే 80 టీఎమ్‌సీల నీటిని నేరడి బ్యారేజ్ నిర్మాణం ద్వారా వినియోగంలోకి తీసుకురావచ్చన్నారు.

## దొంగ ఓట్ల పేరుతో టీడీపీ డ్రామాలు: పెద్దిరెడ్డి



తిరుపతి,ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి: దొంగ ఓట్ల పేరుతో తెలుగుదేశం డ్రామాలు ఆడుతోందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతో ప్లాన్ ప్రకారమే ఆరోపణలు చేస్తున్నారని పెద్దిరెడ్డి చెప్పారు. తిరుపతి పుణ్యక్షేత్రం.. చాలా ప్రైవేటు బస్సులు వస్తుంటాయన్నారు. బస్సుల్లో వెళ్లే ప్రయాణికులను టీడీపీ నేతలు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. టీడీపీ కుట్రలపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తనపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోనని టీడీపీ నాయకులను హెచ్చరించారు. దొంగ ఓట్ల పేరుతో టీడీపీ డ్రామాలు ఆడుతోందన్నారు. ప్రజల్లో బలంలేక టీడీపీ నాటకాలు ఆడుతోందన్నారు. తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రజలే బుద్ధి చెబుతారని పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

## ప్రశాంతంగా తిరుపతి ఉపఎన్నిక పోలింగ్: డీజీపీ



తిరుపతి,ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్ జరుగుతుందని ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ తెలిపారు. శనివారం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. తిరుపతి ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. రాష్ట్ర పోలీస్ బలగాలతో పాటు 69 ప్లటూన్ల కేంద్ర బలగాలతో భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని తెలిపారు. సరిహద్దుల్లో బయట వ్యక్తులు, వాహనాలు రాకుండా కఠిన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే సుమారు 250పైగా వాహనాలను తిప్పి పంపామన్నారు. ఉద్దేశపూర్వకంగా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తారనే సమాచారంతో... అనుమానితులపై నిరంతర నిఘాను ఏర్పాటు చేశామని డీజీపీ సవాంగ్ తెలిపారు. 33,966 మందిని బైండోవర్ చేశామన్నారు. 76 లక్షల నగదు, 6884 లీటర్ల మద్యం సీజ్, 94 వాహనాలు జప్తు చేసినట్లు డీజీపీ సవాంగ్ పేర్కొన్నారు.

## దొంగ ఓట్లు వేసే అవసరం మాకు లేదు: సజ్జల



అమరావతి,ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి: ప్రశాంత వాతావరణంలో తిరుపతి ఉపఎన్నిక పోలింగ్ కొనసాగుతోందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకుంటున్నారన్నారు. అయితే చంద్రబాబు ఈ రోజు కూడా అత్యంత హేయమైన చర్యకు పాల్పడ్డారని మండిపడ్డారు. పోలింగ్‌పై టీడీపీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, తిరుపతికి వచ్చే టూరిస్టులు దొంగ ఓటర్లని టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సుల్లో వెళ్లే ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్‌ను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దొంగ ఓట్ల పేరుతో టీడీపీ డ్రామాలు ఆడుతోందని సజ్జల రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు ఆయన గతంలో చేసిన పనులను తమ ప్రభుత్వానికి ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఓడిపోతారని తెలిసే బాబు ముందుగా సాకులు వెతుక్కుంటున్నారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మహన్‌రెడ్డి వెంట 75 శాతానికిపైగా ఓటర్లు ఉన్నారన్నారు. దొంగ ఓట్లు వేసే అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. డిపాజిట్ కూడా దక్కదనే భయంతోనే చంద్రబాబు దొంగ డ్రామాలు ఆడుతున్నారని, ఓటమిని ఊహించిన బాబు ముందుగానే సాకులు వెతుకుతున్నారని మండిపడ్డారు.

## కోవిడ్‌పై పోరాటానికి కుంభమేళా ఓ ప్రతీకగా నిలవాలి:మోదీ



న్యూఢిల్లీ,ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి: ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో జరుగుతున్న కుంభమేళా ఇక ముగిసే అవకాశాలు ఉన్నాయి. కుంభమేళాపై ప్రధాని మోదీ ఇవాళ తన ట్విట్టర్‌లో స్పందించారు. కుంభమేళా మహా వేడుకను ఇక ఒక సంకేతంగా మాత్రమే చూడాలన్నారు. కరోనా సంక్షోభ వేళ కుంభమేళాను నిలిపివేయడం ఉత్తమం అన్న అభిప్రాయాన్ని ఆయన వినిపించారు. భక్తుల రద్దీ లేకుండా చూడాలన్నారు. నిరంజనీ అకారా సాధువుల క్షేమ సమాచారం తెలుసుకున్నట్లు మోదీ చెప్పారు. హరిద్వార్‌లో జరుగుతున్న కుంభమేళాలో సాధువులు పుణ్య స్నానాలు ఆచరిస్తున్న విషయం తెలిసిందే. అయితే శుక్రవారం రోజున సుమారు 30 మంది సాధువులు కరోనా పరీక్షల్లో పాజిటివ్‌గా తేలారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ.. నిరంజనీ అకారా అధ్యక్షుడు స్వామి అవదేశానంద గిరి జీ మహారాజ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సాధువుల ఆరోగ్యం కోసం అన్ని రకాల సహకారాలు అందించనున్నట్లు ప్రధాని వెల్లడించారు. ఇప్పటి వరకు కుంభమేళాలో సాధువులు రెండుసార్లు పుణ్య స్నానాలు చేశారని, ఇక కుంభమేళాలో జరిగే క్రతువులను ఒక ప్రతీకగా మాత్రమే ఉంచుదామని, దీని వల్ల కరోనా సంక్షోభంపై పోరాడేందుకు బలం వస్తుందని ప్రధాని తెలిపారు. నిరంజనీ అకారా కార్యదర్శి మహంత్ రవీంద్ర పురి కోవిడ్ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలారు. నిరంజనీ అకారా చీఫ్ నరేంద్ర గిరి కూడా కోవిడ్ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలారు. ఆయన్ను రిషికేశ్‌లోని ఎయిమ్స్‌లో అడ్మిట్ చేశారు.

## సచివాలయంలో కరోనా కలకలం..!




అమరావతి,ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో రెండో సారి కరోనా వేగంగా దూసుకువస్తున్న నేపథ్యంలో కరోనా వ్యాది వేగప్రభావం సచివాలయంలో పడింది. కరోనా వేగం తట్టుకోలేక ఆర్దిక శాఖలో పనిచేసే క్రింది స్థాయి అధికారి ఒకరు చనిపోయారు. హైదరాబాదు నుండి వస్తున్న అధికారులు, ఉద్యోగుల వలనే సచివాలయంలో కరోనా తీవ్రత పెరిగిందని ప్రచారం జరుగుతోంది. మొన్నటి వరకు వంద మంది వరకు కరోనా వ్యాది సోకిందని.. ఆ వంద మందిలో కొంత మంది కుటుంబాలకు కూడా కరోనా తాకిందని.. మళ్లీ 200 మంది ఉద్యోగులకు కరోనా పరీక్ష నిర్వహించారని.. వారిలో ఎంత మందికి కరోనా వ్యాది సోకిందనే విషయం ఇంకా బయట పడలేదని.. కానీ ఎక్కువ మందికి కరోనా వ్యాది ఉందని బయట పడే అవకాశాలున్నాయని సీనియర్ ఉద్యోగులు అంటున్నారు. గతంలో కరోనా వ్యాది కొన్ని వందల మందికి సోకినప్పటికీ.. ఇంటి దగ్గర నుండి పనిచేసే సదుపాయాన్ని కలిగించేందుకు అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సహాని అనుమతి ఇవ్వలేదు. అదేమిటని ఉద్యోగ సంఘ నాయకులు అడిగితే..ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారమే తాను నిర్ణయం తీసుకున్నా అన్నారు. తాజాగా సచివాలయ క్రింది స్థాయి అధికారులు, ఉద్యోగులు కరోనా రెండో ఉధృతికి హడలి పోతున్నారు. ఇంటి దగ్గర నుండి పనిచేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నా.. ఇంత వరకు పాలకుల నుండి ఎలాంటి స్పందన బయట పడలేదు. మరో దురదృష్టం ఏమింటే.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాద్‌దాస్ **(మిగతా 2లో..)**

## పవన్, బీజేపీ గ్యాప్ పెరిగిందా..?



తిరుపతి, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:వైసీపీ,బీజేపీ సంబంధాల పై గతంలో ఓ ఇంటర్వ్యూలో జగన్ క్లారిటీ ఇచ్చారు. తమ మధ్య ఎలాంటి స్నేహం లేదు అని అలా అని వైరం లేదని అంశాల వారిగా బీజేపీ ప్రభుత్వానికి సహకరించినట్లు తెలిపారు. ఇక వైసీపీ ప్రభుత్వంపై గత రెండేళ్లుగా బీజేపీ కేంద్ర నాయకత్వం పల్లెత్తు మాట అన్న పరిస్థితి లేదు. ఢిల్లీ స్థాయిలో ఉన్న అవగాహన మేరకే పరస్పరం గౌరవం ఇచ్చిపుచ్చుకున్నారు. బీజేపీ రాష్ట్ర స్థాయి నేతలు జగన్ ప్రభుత్వం పై విమర్శలు చేసిన కేంద్రంలోని పెద్దలు మాత్రం ఎప్పుడు విమర్శించలేదు. తిరుపతి ఉపఎన్నిక నేపథ్యంలో బీజేపీ చీఫ్ నడ్డా జగన్ సర్కార్ పై విరుచుకుపడిన తీరు చూస్తుంటే మాత్రం ఈ రెండు పార్టీల సంబంధం పై అనుమానాలు మొదలయ్యాయి.తిరుపతి లోక్‌సభ ఉపఎన్నిక కొత్త చర్చకు తెరలేపింది. ఇటీవల ఏపీ బీజేపీ నేతలు వైసీపీపై వరసగా విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఈ ఉపఎన్నికలో ఆ విమర్శల డోస్ ఇంకా పెరిగింది. ఇప్పుడు ఆ టెంపరేచర్‌ను ఇంకా పెంచారు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా. నాయుడుపేట ఎన్నికల సభలో పాల్గొన్న నడ్డా.. వైసీపీ సర్కార్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచింది. గడిచిన రెండేళ్లుగా వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్ర బీజేపీ నేతలు ఏదైనా అంటే అన్నారు కానీ.. జాతీయ నాయకత్వం మాత్రం స్పందించిన దాఖలాలు లేవు. అందుకే నడ్డా విమర్శలు పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చగా మారాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సడెన్‌గా ఎందుకు ఈ వైఖరి తీసుకున్నారు. తిరుపతి లోక్‌సభకు ఉపఎన్నిక జరుగుతోంది కాబట్టి ఈ విమర్శలు చేశారా లేక మీరు కూడా ఇలాగే పోరాడాలని ఏపీ బీజేపీ నేతలకు దిశానిర్దేశం చేశారా రానున్న రోజుల్లో వైసీపీతో ఎలా ఉండాలో స్పష్టత ఇచ్చారా అన్నది చర్చగా మారింది. ఇదే సమయంలో రాష్ట్ర పార్టీ నాయకులతో చర్చించిన తర్వాతే నడ్డా ఈ వైఖరి తీసుకున్నారా అన్న అనుమానాలూ ఉన్నాయట. ఇక వైసీపీ నేతలు కూడా నడ్డా విమర్శలకు ఘాటుగానే కౌంటర్ ఇచ్చారు. విభజన తర్వాత ఏపీకీ బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేసింది.తిరుపతి ఉపఎన్నిక బ్యాక్‌డ్రాప్‌లో ఒక్కసారిగా రెండు పార్టీలూ కత్తులు దూసుకోవడం చూసిన వారికి కొత్తగా ఉంది. ఏపీలో బలపడాలని అనుకుంటోన్న బీజేపీ వచ్చే ఎన్నికల వరకు ఇదే వైఖరి తీసుకుంటుందా లేక తిరుపతిలో పోలింగ్ ముగిసిన తర్వాత సాధారణ స్థితికి వచ్చేస్తుందా అన్నది తెలియాల్సి ఉంది. మీరు ఒకటి అంటే మేం రెండు అనగలం అని వైసీపీ కూడా దూకుడు పెంచింది. ఎన్నికల తర్వాత కూడా బీజేపీ విమర్శలకు వైసీపీ దీటుగానే బదులిచ్చే అవకాశాలే ఉన్నాయి. దీంతో రెండు పార్టీల సంబంధాల పై మరోసారి చర్చ మొదలైంది.


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్ధం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపోందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.

ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.
పూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం
జై భీమ్,జై పూలే, జై భారత్

# సచివాలయంలో కరోనా కలకలం..!

(మొదటిపేజీ తరువాయి)

కూడా కరోనా బారిన పడి ఇంటిలోనే వైద్యం చేయించుకుంటున్నారు. ఇక మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి. కరోనా వ్యాది ఉధృతికి ఎలా తట్టుకోవాలంటున్నారు మహిళా ఉద్యోగులు. సచివాలయంలో కరోనా వ్యాది కలకలం సృష్టిస్తుంటే.. మెజార్టీ శాఖాదిపతులు సచివాలయానికి రావటం లేదు. మెజార్టీ మంత్రులు ఎప్పటి నుండో సచివాలయానికి రావటం లేదు. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు కూడా సిఎం నివాసంలోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. కరోనా వ్యాది తీవ్రతకు భద్రతా సిబ్బంది కూడా హడలి పోతున్నారు. సచివాలయానికి సందర్శకులు రాకుండా నిరోదించాలని క్రింది స్థాయి భద్రతా అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. సచివాలయ ఉద్యోగ సంఘ నాయకులు కూడా కరోనా ఉధృతి విషయం తెలిసినప్పటికీ.. ముఖ్యమంత్రిని కలిసి ఇంటి నుండి పనిచేసేందుకు అనుమతి కోరాలనే విషయంలో వెనుకంజ వేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఎంతమంది కరోనా వ్యాది బారిన పడ్డారు. అలా కరోనా వ్యాది బారిన పడ్డ కుటుంబాల వారిలో ఎంతమందికి కరోనా వ్యాది వచ్చిందనే విషయం పూర్తి వివరాలు బయట పడటం లేదు.

## బాబుకు, నారాయణకు ఊరట

విజయవాడ, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:రాజధాని అసైన్డ్ భూ కుంభకోణం కేసులో హైకోర్టులో విచారణ జరిగింది. సిఐడి నమోదు చేసిన కేసును కొట్టేయాలని దాఖలైన క్యాష్ పిటిషన్ విచారణ మీద హైకోర్టు విచారణ జరిపింది. మాజీ సీఎం చంద్రబాబు, మాజీ మంత్రి నారాయణ పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.అయితే వారికి ఊరట నిస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను మూడు వారాలు పొడిగించిన హైకోర్టు, తదుపరి విచారణ ఈ నెల 20 కి వాయిదా వేసింది. అలాగే కౌంటర్ దాఖలు చేయాలని సిఐడి కి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దళితుల అసైన్డ్ భూములను బెదిరించి, భయపెట్టి లాక్కున్నారని మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే ఆర్కే సీఐడీని ఆశ్రయించారు. విచారణ జరిపిన సీఐడీ అధికారులు చంద్రబాబుకు, నారాయణకు నోటీసులు జారీ చేశారు.

## కళ్లతో కరోనా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా వచ్చిన వారితో డైరెక్ట్‌గా ఐ కాంటాక్ట్ అయినా కూడా కరోనా సోకే అవకాశాలు ఉన్నాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. దగ్గు, జ్వరం, జలుబు కాకుండా ఈ సెకండ్ వేవ్‌లో కళ్లతో కూడా కరోనా వస్తుందంటున్నారు. కళ్ళు ఎరుపు ఎక్కడం, పొడిబారడం వంటివి జరుగుతాయని డాక్టర్లు అంటున్నారు. ఐ సైట్ ఉన్నవాళ్లకు కరోనా వస్తే కంటి చూపు మరింత తగ్గుతుందని డాక్టర్లు చెబుతున్నారు. మొదటివేవ్‌లో కరోనా సోకిన వారిలో కళ్లు ఎరుపెక్కడం, పొడిబారడం, కంటి నుంచి నీళ్లు కారడం వంటి లక్షణాలుండేవని వైద్యులు అంటున్నారు. అటువంటి వారిలో కొంతమందికి చూపు తగ్గిందని.. మరికొంతమందికి చికిత్సతో నయమైందని డాక్టర్లు అంటున్నారు. ఇప్పుడు సెకండ్‌వేవ్‌లో కండ్ల కలక కూడా ఒక కారణమవుతోందని నిపుణులు చెబుతున్నారు. కరోనా కళ్లతో కూడా సోకే ప్రమాదముందని.. అందుకే కళ్లజోడు ధరిస్తే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.షుగర్ పేషంట్లు బహిరంగ సమావేశాలకు, గుంపులుగుంపులుగా ఉండేవాళ్లకు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వీరికి కరోనా తొందరగా అవకాశాలున్నాయని.. షుగర్ పేషంట్ల ఇమ్యూనిటి తగ్గడమే ఇందుకు కారణమని డాక్టర్లు అంటున్నారు. అంతేకాకుండా షుగర్ లెవల్స్ ఎల్లప్పుడూ కంట్రోల్‌లో ఉండేలా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు

## రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు చంద్రబాబు లేఖ

అమరావతి, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల్లో అధికార వైసీపీ అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల అధికారికి చంద్రబాబు నాయుడు లేఖ రాసారు. ప్రక్కన ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి, జిల్లాల నుండి అధికార పార్టీకి చెందిన వ్యక్తులు తిరుపతి పార్లమెంటు పరిధిలోకి చొరబడ్డారు అని లేఖలో పేర్కొన్నారు.

తిరుపతి పార్లమెంటులోని సరిహద్దు ప్రాంతాలలోని చెక్ పోస్ట్ ల వద్ద సరైన నిఘా లేదు అని మరింతగా నిఘా పెంచాలి అని చంద్రబాబు కోరారు. నిఘా లేకపోవడంతో అనేక మంది బయటి వ్యక్తులు లోపలికి చొరబడుతున్నారు. ఈ రోజు జరిగే పోలింగ్ లో అక్రమాలకు పాల్పడేందుకు చీకటి మంతనాలు జరుపుతున్నారు.ఊర్లలో లేనివాళ్ళు, వేరే ప్రాంతాలకు వలస వెళ్ళిన వాళ్ళు, చనిపోయిన ఓటర్లను గుర్తించి ఉదయాన్నే రిగ్గింగ్ చేసుకోవడానికి అధికార వైసీపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుందని విమర్శించారు.తిరుపతి ఉప ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడేందుకు బయట వ్యక్తులు భారీగా వచ్చి చేరుతున్నారని తెలుగుదేశం పార్టీ ఎన్నికల సంఘానికి ఇదివరకే తెలియజేసింది. పుంగనూరు నుండి బస్సులలో భారీ సంఖ్యలో తిరుపతి పార్లమెంటు లోకి వస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు ఎన్నికల సంఘం తక్షణమే తగు చర్యలు చేపట్టాలి. తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో, ప్రత్యేకంగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ లో అదనపు కేంద్ర బలగాలను మోహరించి బయటి వ్యక్తులను నియంత్రించండి అని చంద్రబాబు కోరారు.

## బ్యాంకులో బంగారం మాయం

కర్నూలు, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధికర్నూలు జిల్లా ఉయ్యాలవాడ ఎపి జిబిలో 1.3 కేజీ బంగారం గల్లంతు అయింది. మండల కేంద్రమైన ఉయ్యాలవాడ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ లో 1.3 కేజీ బంగారం మాయమైంది. శుక్రవారం ఒక రైతు తన బంగారు లోన్ రెన్యూవల్ చేసేందుకు రావటం తో అ రైతు బంగారం కనిపించలేదు. స్థానిక మేనేజర్ మధుసూదన్ నంద్యాల ఆర్ఎం కు సమాచారం అందించారు. ఆర్ ఎంజెఎల్ఎన్ ప్రసాద్ ఉయ్యాలవాడ బ్యాంక్ కు చేరుకొని వెరిఫై చేయగా 1.3 కేజీ గోల్డ్ గల్లంతు అయినట్లు గుర్తించారు. ఆర్ఎమ్ మరియు మేనేజర్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఫిర్యాదు చేశారు.







# తిలక్ యూ.పి మునిసిపల్ స్కూల్‌ను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి





నరసరావుపేట, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి స్థానిక ప్రకాష్ నగర్ లో ఉన్నటువంటి శ్రీ తిలక్ యూ.పీ మున్సిపల్ స్కూల్ నందు శనివారం విజిట్ చేయడం జరిగింది .ఈ సందర్భంగా స్కూల్ నందు ప్రతి ఒక్క తరగతి గదులలో ఉన్నటువంటి పిల్లలతో మాట్లాడుతూ మీ టీచర్స్ మీకు కరోనా నిబంధనలు అనగా ప్రతిరోజు స్కూల్ కి వచ్చేటప్పుడు మాస్క్ వేసుకోవడం, శానిటైజర్ లేదా సబ్బుతో చేతులు కడుక్కోవడం, భౌతిక దూరం పాటిస్తూ తరగతి గదులను కూర్చోవడం వంటి వాటిని మీకు చెబుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు, అదేవిధంగా ఏ విధంగా స్కూల్ నందు ఉపాధ్యాయులు మీకు బోధిస్తున్నారా? లేదా? అని పిల్లలకు కొన్ని ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకోవడం జరిగింది. మ్యాథమెటిక్స్ నందు కొంచం వెనుకబడి ఉన్నటూన్నారు కావున మ్యాథమెటిక్స్ సబ్జెక్టు చాలా ఇంపార్టెంట్ కాబ్బట్టి పిల్లలకు సబ్జెక్టు పై బాగా పట్టు ఉండాలి కావున ప్రతి రోజు వారందరికీ మాక్స్ టేబుల్స్ నందు బై హార్డ్ చేయించాలని దీనికి సంబంధించి ప్రతి ఒక క్లాస్ టీచర్ బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.నేను మరల పది రోజులలో విజిట్ చేయడం జరుగుతుందని అప్పుడు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు మ్యాథమెటిక్స్ నందు 20 టేబుల్స్ చెప్పగలిగే లా ఉండాలని దీనికి సంబంధించిన పూర్తి బాధ్యత స్కూల్ హెచ్.ఎం తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం స్కూల్ నందు మిడ్ డే మీల్స్ భోజనం బాగుంటుందా? ఎన్నింటికి భోజనం స్టార్ట్ చేస్తున్నారు? అని స్వయంగా పిల్లలను అడిగి తెలుసుకున్నారు.. స్కూల్ కి ప్రతిరోజు పిల్లలందరూ ప్రభుత్వం ఇచ్చినటువంటి స్కూల్ యూనిఫాం, షూస్ బెల్ట్, బ్యాగ్ తప్పనిసరిగా వేసుకునే విధంగా స్కూల్ ఉపాధ్యాయులు చూడాలని, పబ్లిక్ వారిని ఆ డ్రెస్ లో చూసినప్పుడు వీరు చదువుతుంది గవర్నమెంట్ స్కూల్ కు కాదు కార్పొరేట్ స్కూల్ అనే భావన కలిగే విధంగా పిల్లల %ర్ఘ్‌బం% ఉండాలని తెలియజేశారు. సదరు కార్యక్రమంలో లో హెచ్ఎం కె.యస్ నరసింహారావు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిర్ ఇండియా అమ్మకం షురూ..!




న్యూఢిల్లీ, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:పీకల్లోతు అప్పుల్లో ఉన్న ప్రభుత్వ ఎయిర్‌లైన్స్ కంపెనీ ఎయిర్ ఇండియా అమ్మకం పనులను కేంద్ర ప్రభుత్వం మొదలుపెట్టింది. ఆసక్తి ఉన్న సంస్థల నుంచి ఫైనాన్షియల్ బిడ్లను ఆహ్వానించింది. ఈ ఏడాది సెప్టెంబరులోపే కంపెనీ అమ్మకం పూర్తవుతుందని ప్రకటించింది. టాటా గ్రూప్ సహా పలు కంపెనీలు ఎయిర్ ఇండియా కోసం గత డిసెంబరులోనే ప్రిలిమినరీ బిడ్స్ వేశాయి. అర్హులైన బిడ్డర్లకు ఎయిర్ ఇండియా వర్చువల్ డేటా రూమ్ (వీడీఆర్) యాక్సెస్ ఇచ్చారు. వాళ్లు అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇచ్చారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియాలను 2007లో విలీనం చేశారు. అప్పటి నుంచి ఎయిర్ ఇండియా నష్టాలతో సతమతమవుతోంది. ఈ కంపెనీలో వందశాతం వాటాలను అమ్మేయాలని ప్రభుత్వం చాలా కాలం క్రితమే నిర్ణయించింది. అయితే కరోనా వల్ల ప్రిలిమినరీ బిడ్స్ వేయడానికి గడువును ఐదుసార్లు పొడగించారు. ఎయిర్ ఇండియాను దక్కించుకున్న కంపెనీకి 4,400 డొమెస్టిక్, 1,800 ఇంటర్నేషనల్ ల్యాండింగ్, పార్కింగ్ స్లాట్లు దక్కుతాయి. విదేశీ ఎయిర్‌పోర్టుల్లోనూ ఎయిర్ ఇండియాకు 900 స్లాట్లు ఉన్నాయి. నష్టాలతో కునారిల్లుతున్న ఎయిరిండియాను అమ్మడం లేదా మూసేయడం తప్ప వేరే మార్గం లేదని కేంద్ర సివిల్ ఏవియేషన్ మినిస్టర్ హర్దీప్ సింగ్ పురి అన్నారు. ఈ కంపెనీని ప్రభుత్వం నడపడం ఎంతమాత్రమూ సాధ్యం కాదని ప్రకటించారు. ఎయిరిండియాకు ఇప్పటికే రూ.60 వేల కోట్ల అప్పులు ఉన్నాయని, రోజుకు రూ.20 కోట్ల నష్టాలు వస్తున్నాయని వెల్లడించారు. కంపెనీని వందశాతం ప్రైవేటైజేషన్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. నిజానికి 2017లోనే కంపెనీ అమ్మకానికి బిడ్లను పిలిచినా, పెద్దగా స్పందన రాలేదు. బిడ్డరే మొత్తం అప్పును భరించాలన్న షరతు విధించడం ఇందుకు కారణం. కొంతకాలం తరువాత ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఎంత అప్పును భరించాలన్నది సూటర్లకే వదిలేస్తున్నట్టు ప్రకటించింది.

## రైతుపై ఎలుగుబంటి దాడి

అనంతపురంఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామంలో హరిజన మల్లన్న పై ఎలుగుబంటి దాడి చేసింది. ఈ ఘటన లో గాయపడిన మల్లన్న ను కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేశారు. చాపిరి గ్రామంలో శివారులో ఉన్న పొలంలో వేరుశెనగ, వాము కాపలాగా తెల్లవారుజాము వెళ్తున్న సమయంలో ఎదురుగా వచ్చి ఎలుగుబంటి దాడి చేసింది. ఆ గ్రామంలో శివారులో ఉన్న ప్రజలు, కుక్కలు రావడంతో ఎలుగుబంటి రావడంతో సమీప పొలాల్లో పరుగులు తీసింది. భయాందోళనలో చాపిరి గ్రామస్తులు అటవీశాఖ అధికారులు సమాచారం అందించారు. చాపిరి గ్రామాల్లో ఎలుగుబంటి దాడి మూడోసారి జరగడంతో ఫారెస్ట్ అధికారులు పట్టించుకోలేదని చాపిరి గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు ఆసుపత్రిలో మల్లన్న, వైద్యులతో సమాచారం సేకరించారు.

## ఉపాధి హామీ పథకం పనుల్లో తీవ్ర అస్వస్థకు గురైన మహిళ

నాగాయలంక,ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:కృష్ణా జిల్లా నాగాయలంక మండలం చోడవరం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ,ఉపాధి హామీ పథకం పనులు నిర్వహిస్తున్న మహిళ ఎండ తీవ్రతకు ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోవడంతో పక్కనే ఉన్న వారందరూ హుటాహుటిన మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఉపాధి హామీ కార్మికులు, ఏ పీ ఓ తమను బెదిరింపులకు గురి చేస్తున్నాడ అంటున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందు వలన చాలామంది అస్వస్థతకు గురవుతున్నారు సమయాన్ని తగ్గించి తాము చేయవలసిన పని పూర్తి చేసుకొని వెళ్లే లాగా వెసులుబాటు కల్పించాలని ,ఏ పీ ఓ ని కోరడంతో ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు పని చేయవలసిందేనని, లేనియెడల పనికి రావాల్సిన అవసరం లేదు మానేయమని బెదిరిస్తున్నట్లు అంటున్నారు. గతంలో మనిషికి 8 మీటర్లు టార్గెట్ గా ఇచ్చారని వాటిని ఉదయాన్నే ఆరు గంటల నుండి ఎనిమిది గంటల వరకు పూర్తిచేసుకుని ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేది .ఇప్పుడు ఆలా టార్గెట్లు కాకుండా సమయానుకూలంగా చేయవలసిందేనని బెదిరిస్తూ, కనీసం పనులు జరుగుతున్న ప్రాంతంలో మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్ లాంటి వసతులు కూడా కల్పించడం లేదని,, ఇలా ఎవరైనా అస్వస్థతకు గురై ప్రాణాల మీదకు వచ్చిన, ఏదైనా విష సర్పాలు కరిచినా ఉపాధి హామీ కార్మికులు ప్రాణాలు ఇవ్వాల్సిందే తప్ప అధికారులు స్పందించడం లేదు, తమ గోడును చెప్పుకునేందుకు ఒక్కరు కూడా అందుబాటులో ఉండటం లేదు, ఇప్పటికైనా అధికారులు స్పందించి గతంలో లాగా వారికి కేటాయించిన పనిని ఉదయం పూట అనుకూల సమయాలలో పూర్తి చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించి, త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్ లాంటివి పనిచేస్తున్న ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ కార్మికులు కోరుకుంటున్నారు.

# పద్మశ్రీ వివేక్ కన్నుమూత

చెన్నై, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:ప్రముఖ తమిళ హాస్యనటుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వివేక్ (59) గుండెపోటుతో చెన్నైలో శనివారం తెల్లవారుజామున ఐదు గంటలకు కన్నుమూశారు. గురువారం కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్న ఆయన శుక్రవారం ఉదయం సాలి గ్రామంలోని తన ఇంట్లో శ్వాస ఆడడంలేదని చెబుతూనే కిందపడి స్పృహ కోల్పోయారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయన్ను ఓ ప్రైవేట్ హాస్పిటల్లో జాయిన్ చేశారు. అయితే, కోవిడ్ టీకా కు గుండెపోటు సంబంధం లేదని వైద్యులు తేల్చి చెప్పారు. డాక్టర్లు చికిత్స అందిస్తున్న క్రమంలో శనివారం ఉదయం వివేక్ కన్నుమూశారు. ఆయనకు భార్య అరుళ్ సెల్వి, ముగ్గురు పిల్లలున్నారు. 1987 లో విడుదల అయిన మనతిల్ ఒరుతి వేంద్రుం అన్న సినిమాతో అయన అరంగేట్రం చేసారు. అంతకుముందు అయన దర్శకుడు బాలచందర్ దగ్గర సహాయకుడుగా, స్క్రిప్ట్ రైటర్ గా పనిచేసారు .గురువారమే అయన కోవిడ్ వ్యాక్సిన్ అందరూ వేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో అయన వ్యాక్సిన్ వేసుకున్నారు. ఆరేళ్ల ముందు వివేక్ కుమారుడు డెంగీ జ్వరంతో మృతి చెందాడు. అప్పటి నుంచి వివేక్ దిగులుతో సినిమాలు చేయడం తగ్గించారు. ఆయనకు తమిళనాడులో మంచి ఫాలోయింగ్ ఉంది. పలు సామాజిక కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొనే వారు. పర్యావరణ కార్యకర్తగా ఆయన పలు కార్యక్రమాలు నిర్వహించారు. రజనీ కాంత్, కమల్ హాసన్తో ఆయన చాలా చిత్రాల్లో నటించారు. అపరిచితుడు, శివాజీ వంటి చిత్రాల్లో ఆయన నటనకు మంచి స్పందన వచ్చింది. 2009లో ఆయనకు కేంద్రం పద్మశ్రీ పురస్కారాన్ని అందించింది. తమిళనాడు ప్రభుత్వం కళైమామణి బిరుదునిచ్చింది.

## కోవిడ్ వైద్యానికి అధిక ఫీజు పై కేసులు నమోదు

అమరావతి,ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:కొవిడ్ చికిత్సకు ప్రభుత్వం ప్రకటించిన ధరల కంటే ప్రైవేట్ వైద్యశాలల్లో ఎక్కువ ఫీజులు వసూలు చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి, కొవిడ్ జిల్లా ప్రత్యేకాధికారి ఆర్.పి.సిసోడియా హెచ్చరించారు. ప్రకాశం భవన్లోని స్పందన భవన్లో మాట్లాడుతూ కరోనా అనుమానితులు 104 నంబరుకు లేదా 1902కు ఫోన్ చేస్తే ఆరోగ్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి, అవసరమైతే వైద్యశాలకు తరలించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నా రు. జిల్లాలో సుమారు 65 వేల కొవిడ్ కేసులు నమోదు కాగా, ప్రస్తుతం 2,288 క్రియాశీలక కేసులు ఉన్నాయన్నారు. వివాహాలు, ఫంక్షన్ హాళ్లు, సినిమా థియేటర్లు, ప్రార్థనా స్థలాల వంటి సమూహం అధికంగా ఉండే చోట దృష్టి పెట్టి వైరస్ వ్యాప్తి నివారణకు మరిన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. కలెక్టర్ పోలా భాస్కర్ మాట్లాడుతూ కరోనా బాధితులకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్యశాలలతోపాటు, ప్రైవేట్ వైద్యశాలల్లో కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. 1,500 పడకలు ఉన్నాయన్నారు. ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మాట్లాడుతూ కొవిడ్ నివారణ చర్యలను మరింత సమర్థమంతంగా అమలు చేసేలా పోలీసుశాఖ సిద్ధంగా ఉందన్నారు.

## వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ చక్రధర బాబు

నెల్లూరు,ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల సరళిని శనివారం వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ చక్రధర బాబు మరియు అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన్న ప్రాంగణం నుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికలు శనివారం ప్రాదేశిక 7 నియోజకవర్గాలలో తో పాటు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, నగరి, సూళ్లూరుపేట, నాయుడుపేట, గూడూరు పైతర మున్సిపాలిటీలలో జరుగుతున్నాయన్నారు. పోలింగ్ కేంద్రాలలో గట్టి పోలీసు నిఘా తో పాటు, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు.

# గుడివాడ పట్టణంలో జీవీ మాల్ ను ప్రారంభించిన మంత్రి కొడాలి నాని



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి : గుడివాడ పట్టణం పోస్టాఫీస్ రోడ్డులో నూతనంగా నెలకొల్పిన జీవీమాల్ షాప్ అండ్ సెలబ్రేట్ షోరూంను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తో కలిసి రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) శనివారం ప్రారంభించారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ మంత్రి కొడాలి నానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జీవీ మాల్ లో వస్త్ర శ్రేణిని మంత్రులు కొడాలి నాని, వెల్లంపల్లి శ్రీనివాస్ లు పరిశీలించారు. జీవీ మాల్ విశిష్టతలు, ప్రత్యేకతలను సంస్థ ఎండీ గుర్రం ఉమాహేశ్వరరావు మంత్రులకు వివరించారు. అనంతరం తొలి కొనుగోలుదారులకు వస్త్రాలను అందజేశారు. మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో ప్రతిష్టాత్మక సంస్థ జీవీమాల్ షాప్ అండ్ సెలబ్రేట్ ను నెలకొల్పడం అభినందనీయమని అన్నారు. ప్రతి కుటుంబానికి అవసరమైన అన్నిరకాల దుస్తులను అందుబాటులో ఉంచారన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జీవీమాల్ సంస్థ నాణ్యమైన ఉత్పత్తులను గుడివాడ ప్రాంత ప్రజలకు విక్రయిస్తూ అందరి ఆదరాభిమానాలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు మండలి హనుమంతరావు, పాలడుగు రాంప్రసాద్, వ్యాపారవేత్త మాటూరి రంగనాథ్, ఏపీ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ కేబీజీ తిలక్, ప్రముఖులు తుంపూడి నాగవెంకట సాంబశివరావు, ఘంటసాల సంపత్ కుమార్, ఘంటసాల రవికుమార్, పర్వతనేని కృష్ణప్రసాద్, యెండూరి కిషోర్, మానికొండ రామకృష్ణ, వీ నాగధర్, బొగ్గరపు తిరుపతయ్య, పోకూరి మోహనరావు, తిరువీధి శ్రీరాములు, మాటూరి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



## జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి

రాజుపాలెం, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి: మహమ్మారి నుంచి త్వరగా కోలుకోవాలని కోరుతూ బెల్లంకొండ అడ్డరోడ్డు వద్ద వేంచేసిఉన్న శ్రీ కోళ్లురు ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో కోట్లాది అభిమానుల హృదయాల్లో కొలువైన ఆరాధ్యదైవం మన జనసేనాని గోత్ర నామాలతో ప్రత్యేక అర్చన కార్యక్రమం జరిపించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తోట. నరసయ్య గారు, కేదారి. రమేష్, అంచుల. అనేశ్ మరియు యర్రంశెట్టి. రామకృష్ణ గారు, జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు...మీ కేదారి. జై జనసేన జైజై జనసేనాని...

## పట్ట పగలే వెన్నెల నిస్తున్న వీధిలైట్లు

### పట్టించుకోని పంచాయతీ అధికారులు



బెల్లంకొండ: ప్రజా పాలన మండలంలో వీధిలైట్లు నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామ పంచాయతీలకు భారీగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని వివిధ గ్రామల ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు వీధిలైట్ల నిర్వహణలో క్షేత్రస్థాయిలో సిబ్బంది రాత్రిపూట వెలిగించి ఉదయాన్నే ఆవక పోవటంతో గ్రామ పంచాయతీలకు అధిక విద్యుత్ బిల్లులు వస్తున్నాయని వివిధ గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు అదేవిధంగా గ్రామానికి మంచినీటి సరఫరా చేసే మోటార్ల నిర్వహణ ఈ విషయంలో కూడా చాలా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు గ్రామాలలో సిమెంట్ వరలతో చిన్న వాటర్ ట్యాంక్ లు ఏర్పాటు చేయడం జరిగింది ఆ ట్యాంక్ నిండగానే బంద్ చేసే వాళ్లు లేక ఆ ట్యాంక్ నుండి నీళ్లు వృధాగా సైడ్ కాలువల బారిన పడుతున్నాయి సచివాలయ సిబ్బంది కొంతమంది క్షేత్రస్థాయిలో పర్యటించిన పోవటం వల్ల గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేక ఏ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలో తెలియని పరిస్థితి చోటు చేసుకుంది అదే విధముగా వాటర్ ట్యాంక్ కుల వద్ద కొంతమంది వ్యక్తులు మోటర్లు ఆన్ చేసి ద్విచక్ర వాహనాలను గేదెలను కడుక్కోవటం జరుగుతుంది గత నెల కిందట వరకు స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు ఉండటంవల్ల ఈ విధంగా ఉంది కాబట్టి ప్రస్తుతం అన్ని పంచాయతీలకు సర్పంచులు ఉన్నారు ఇకనైనా గ్రామ పంచాయతీ వ్యవస్థ బాగుపడాలని వివిధ గ్రామాల ప్రజలు ఆశిస్తున్నారు.

# నరసరావుపేట ఆర్టీసీ డిపో గిఫ్ట్ స్కీమ్ యొక్క లక్కీ డీప్ విజేతలు



నరసరావుపేట, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట డిపో బస్టాండ్ ఆవరణలోశనివారం ప్రయాణికులు మరియు సిబ్బంది సమక్షములో నరసరావుపేట - గుంటూరు (పల్లెవెలుగు) మరియు నరసరావుపేట - పిడుగురాళ్ళ (పల్లెవెలుగు) బస్సుల యందు ప్రయాణించి రెండవ సారి లక్కీ డీప్ ద్వారా ముగ్గురు విజేతల చొప్పున ఎంపిక చేసి వారికి చందన షాపింగ్ మాల్, నరసరావుపేట వారి సౌజన్యంతో బహుమతులను డిపో మేనేజర్ అబ్దుల్ సలాం విజేతలకు అందజేయడమైనది. మరియు ప్రయాణికులను ఆర్టీసీ సేవలను వినియోగించుకొనవలసినదిగా కోరడమైనది.

లక్కీ డీప్ లో గెలుపొందిన వారి వివరములు- గుంటూరు రూటులో

1. కె.మల్లేశ్వరి
   సెల్ నెం: 9347615808
2. టి.యస్.యస్. రెడ్డి
   సెల్ నెం:8978336873
3. లక్ష్మీనారాయణ
   సెల్ నెం:9160498150

లక్కీ డీప్ లో గెలుపొందిన వారి వివరములు- పిడుగురాళ్ళ రూటులో

1వెంకటేశ్
సెల్.7702666818
2.వీరయ్య
సెల్.6281842098
3.యస్.అనిత
సెల్.9052429317

బహుమతులను గెలుపొందిన వారికీ డిపో మేనేజర్ యస్. కె. అబ్దుల్ సలాం శుభాకాంక్షలు తెలుపుతూ.. చందన షాపింగ్ మాల్, నరసరావుపేట వారికి కృతజ్ఞతలు తెలుపటమైనది.

## అంగన్వాడీ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ ఐ .సి.డి.యస్ ప్రాజెక్టు అధికారి శైలజ

బాపట్ల ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:పిట్టలవానిపాలెం యమ్.పి.డి.ఓ ఆఫీస్ నందు అంగన్వాడీ అభివృద్ధి కమిటీ లకు మండల స్థాయి శిక్షణ శిబిరం ఈ రోజు,రేపు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో బాపట్ల ఐ .సి.డి.యస్ ప్రాజెక్టు అధికారి శైలజ ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి అంగన్వాడీ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్టున్నారని,అందుకుగాను కొంత బడ్జెట్ ను కేటాయించడం అభినందనీయంఅని ఇందులో భాగంగా పిట్టలవానిపాలెం మండలానికి మూడు అంగన్వాడీ కొత్త భవనాలు,నాలుగు అంగన్వాడీ భవనాల మరమ్మతులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు ఏడుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పడి మీ మీ అంగన్వాడీ కేంద్రాలకు కావాల్సిన సదుపాయాలను ప్రభుత్వం ద్వారా ఏర్పరచుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ అరుణ కుమారి ఎ.ఈ శ్రీనివాసరావు ,చైతన్య గోదావరి బ్యాంక్ మేనేజర్ ,అంగన్వాడి అభివృద్ధి కమిటీ సభ్యులు ,అంగన్వాడీ టీచర్స్, మహిళ సంరక్షకులు ,సచివాలయ టెక్నికల్ అసిస్టెంట్స్ మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## యాచకులకు బిర్యానీ ప్యాకెట్స్ పంపిణీ



పెనుగంచిప్రోలు ఏప్రిల్ 15 (ప్రజాపాలన) పెనుగంచిప్రో లు గ్రామంలోని శ్రీ తిరుపతమ్మ దేవస్థానం వద్ద దేవినేని రాజశేఖర్(నెహ్రు)4వ వర్ధంతి సందర్భంగా గ్రామం లోని పారిశుద్ధ్య కార్మికులకు, యాచకులకు బిర్యానీ ప్యాకెట్స్ పంపిణీ చేసి,అనంతరం మానసిక వికలాం గుల స్వచ్ఛంద సంస్థ వృద్ధాశ్రమం నందు వికలాం గులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కృష్ణాజిల్లా వైస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఏలూరి శివాజీ, అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి రా ష్ట్రంలో మంత్రిగా చేసిన దేవినేని నెహ్రూ పేద ప్రజల కు అండదండగా ఉంటూ ఎంతో కృషి చేశారని వారిని గుర్తుతెచ్చుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించా మ ని ఏలూరు శివాజీ పేర్కొన్నారు

## అంబటి తోనే అభివృద్ధి: సర్పంచ్ అంచుల రామాంజనేయులు

రాజుపాలెం,ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:రాజుపాలెం మండల పరిధిలోని అంచుల వారి పాలెం గ్రామంలో ఎమ్మెల్యే అంబటి రాంబాబు సహకారంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి మానస పుత్రిక లు ఐన సచివాలయం వ్యవస్థలో అంతర్భాగం ఐన రైతు భరోసా కేంద్ర నిర్మాణం కోసం ప్లానింగ్ పనులను శనివారం పర్యవేక్షణ చేయడం జరిగిందని అంచుల వారి పాలెం గ్రామ సర్పంచ్ అంచుల రామాంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అంబటి రాంబాబుతోనే అభివృద్ధి పనులు జరుగుతాయని పేర్కొన్నారు. గ్రామాలలో ఈరోజు ప్రతి ప్రభుత్వ పథకం కూడా పేదలందరికీ అందించడం ఎంతో ఆనందకరమైన విషయం అన్నారు. పెన్షన్లు సచివాలయం వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ ఇలా ప్రతి పథకం కూడా ఈరోజు ఎలాంటి అవినీతి లేకుండా నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విలేజ్ ప్లానింగ్ ఇంజనీర్ రాంబాబు, అనుపాలెం ప్లానింగ్ ఇంజనీర్ మణికంఠ, మేస్త్రి తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంకొండలో పాజిటివ్ కేసు నమోదు



బెల్లంకొండ,ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:మండల కేంద్రంలోనిబేడ బుడగ జంగాల కాలనీలో ఒక పాజిటివ్ కేసు నమోదయినట్లు బెల్లంకొండ సచివాలయ ఏ ఎన్ ఎం మధులత తెలిపారు. తిరుపతమ్మ (22 )సంవత్సరాలు అనే మహిళకు కరొన పాజిటివ్ అని నిర్ధారణ కావటంతో వెంటనే సమాచారం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సిబ్బంది తగు శానిటైజర్స్ చల్లి పరిసర ప్రాంతాలలో బ్లిస్సింగ్ తొ శుభ్రపరిచారు తిరుపతమ్మ ప్రస్తుతం చేబ్రోలు మండలం గరిక పాలెం గ్రామంలో జీవనోపాధి కోసం ఆ గ్రామంలో ఉంటున్నారు గత రెండు మూడు రోజుల నుండి జ్వరం రావడంతో కరోన టెస్ట్ చేపించు కోవడంతో తనకు పాజిటివ్ తేలడంతో ప్రస్తుతం తిరుపతమ్మ గరిక పాలెంలో హోమ్ క్వారంటైన్లలో ఉంటూ చికిత్స తీసుకుంటుంది అదేవిధంగా అదే కాలనీకి చెందిన డెబ్బై నాలుగు సంవత్సరముల మహిళా ఒక ప్రవేటు హాస్పిటల్ నందు పరీక్ష చేయించుకోవడం జరిగిందని కరోనా రిపోర్ట్ రావాల్సి ఉందని తెలియజేశారు. అదే కాలనీకి చెందిన ముగ్గురు పిల్లలు కాలనీలో చదువుతున్నారు ఈ నేపథ్యంలో ఆ పాఠశాలలోని చుట్టూ పరిసరప్రాంతమంతా శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షేక్ బాషా ,నాగమణి ఆశా వర్కర్స్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

# సార్ జర ఇటు.. దేకోనా..!

### రక్షణ వలయం లేని ట్రాన్స్ఫార్మర్లు



బెల్లంకొండ, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని ట్రాన్స్ఫార్మర్లు లతో ఇప్పటికీ పలు ప్రమాదాలు అయినా స్పందించని అని అధికారులు..... మనిషి రాతియుగం నుండి అధునాతన యుగానికి మారినట్లుగా జ్ఞానిక విద్యుత్ సృష్టి నీటితో తయారు చేయబడి ప్రపంచానికి వెలిగిస్తున్న విద్యుత్ కొద్ది పాటి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రాణాలను బలి తీసుకుంటుంది వివరాల్లోకి వెళితే బెల్లంకొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఒకప్పుడు త్రీఫేస్ ద్వారా విద్యుత్తు సప్లై చేస్తూ ప్రధాన ట్రాన్స్ఫారం ఒకటే గ్రామాల కనిపించేది మారుతున్న కాలాలు సరంగా విద్యుత్ అవసరాలు పెరగడంతో వాణిజ్య విద్యుత్ అవసరాల కోసం త్రీఫేస్ గా అలాగే గృహ అవసరాల కోసం సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు మండలంలోని బెల్లంకొండ గ్రామం మినహా సుమారు 11 గ్రామాల్లో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు ఇవి వందకు పైగా గ్రామాల్లో కలవు కానీ వీటికి ఎక్కడ అ ఎలాంటి సేఫ్టీ మెజర్మెంట్స్ పాటించకుండా మూడు అడుగుల ఎత్తులో ఫీజు ఏర్పాటు చేసి వదిలివేశారు దీంతో ట్రాన్సఫర్ దగ్గర కూడా సరిగా లేకపోవడంతో గతంలో మండలంలోని పలు ప్రమాదాలు సంభవించాయి ప్రభుత్వం నుండి సేఫ్టీ వస్తువులు వచ్చిన వాటిని స్థానిక అధికారి ఒకరు పూర్తిగా పక్కదారి పట్టించారని భోగట్టా ఈ ట్రాన్స్ఫార్మర్ వద్ద పశువులు పశువులు పొడుచుకుంటూ ట్రాన్స్ఫారంల మీద పడి చనిపోయిన సంఘటనలు ఉన్నాయనీ గ్రామస్థులు తెలుపుతున్నారు అదేమని సంబంధిత అధికారులకు ప్రశ్నిస్తే మాకు ఎటువంటి సంబంధం లేదని బుకాయిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు ట్రాన్స్ఫారం ల మీద శ్రద్ధ ఉంచి లో లెవెల్ లో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను హై లెవల్ లో అమర్చాలని ట్రాన్స్ఫారం నికి సంబంధించిన ఫీజులు కూడా హై లెవల్ లో అమర్చే విధంగా చర్యలు చేపట్టి తమ అమూల్యమైన ప్రాణాలను కాపాడాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(An Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాలలో ఏ ఒక్కటి నచ్చినా www.ambedkarrajaneethi.com వెబ్‌సైట్ ద్వారా మీ కుటుంబ సభ్యులందరు మెంబర్స్‌గా చేరండి. సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

కనీసం ఏడు (7) కులాల నుండి 21 మంది ప్రతినిధులతో ప్రతి కమిటీ నిర్మాణం జరుగును.
తెలంగాణ రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయి కమిటీలలో చేరాలని ఆసక్తి ఉన్నవారు

సంప్రదించగలరు.
తెలంగాణ రాష్ట్ర కమిటీ
రాష్ట్ర కన్వీనర్ : డాక్టర్ ఆదికొండ వెంకట రాజయ్య సెల్ 9949012535, 9494512535
అడిషనల్ కన్వీనర్ : అరెపల్లి రాజేందర్ సెల్ : 9440918371
కోశాధికారి : డి. గోవర్ధన్ సెల్ : 9963300551
కో-కన్వీనర్స్
రుంజ ప్రేమ్ కుమార్ సెల్ : 9494447580
పెండ్యాల అనంతయ్య సెల్ : 9849361492
కె. అశోక్ కుమార్ సెల్ : 7207897749
ఉప్పు సత్యనారాయణ సెల్ : 8688300704
మల్లెల రామనాథం సెల్ : 9346939481
డాక్టర్ గుండు కిష్టయ్య ముదిరాజ్ సెల్ : 9948335870

Central Working Committee Members :
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
జై భీమ్ జై పూలే జై భారత్

# ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 18, ఏప్రిల్ 2021

# స్వతంత్రం కోల్పోయిన ఈసీ

పాత తరహా పద్ధతుల్లో ప్రచారం నిర్వహించడం, ఓట్లను అర్థించడం అనే వాటికి కాలం చెల్లిపోయింది. ఎన్నికలు ఇంకెంతమాత్రం ప్రజాస్వామ్య ఉత్సవంగా జరగడం లేదు. అవి ప్రత్యేకంగా రూపకల్పన చేసిన ఒక తంతుగా మిగులుతున్నాయే తప్ప ప్రజాస్వామ్య వేడుకగా ఉండడం లేదు. ఆరవ లోక్‌సభ (1977–80)కు జరిగిన ఎన్నికలు అవి. ఆ సార్వత్రిక ఎన్నికలలోనే నేను మొట్టమొదటిసారి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాను. అప్పుడు పరిస్థితి ఇంత వికృతంగా లేదు. ఆ ఎన్నికలలో అవాంఛనీయమైన విషయాలు ఉన్న మాట నిజమే గానీ నేడు మనం చూస్తున్నంత అసహ్యకర పరిణామాలు ఆనాడు అనూహ్యమైనవి. అత్యవసర పరిస్థితిలో జైళ్ళలో నిర్బంధించిన నాయకులు అందరినీ విడుదల చేశారు. ఒక శక్తిమంతమైన, పునరుజ్జీవితమైన ప్రతిపక్షం ఇందిరకు గట్టి పోటీ నిచ్చింది. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే ఆ ఎన్నికలలో, ఉత్తర భారతావనిని ఊపివేసిన ఎమర్జెన్సీ వ్యతిరేక పవనాలు వింధ్య పర్వతాలను దాటలేకపోయాయి. 1977 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, న్యాయబద్ధంగా జరిగాయి. ఎన్నికల సంఘం స్వతంత్ర వైఖరితో వ్యవహరించింది. ప్రచారంలో ఉపయోగించే వాహనాలకు, పోస్టర్లు, కరపత్రాల ముద్రణకు, సమావేశాలు, సభల నిర్వహణకు అభ్యర్థులు భారీగా ఖర్చు చేశారు. అది నిజమైన ఎన్నికల ప్రచారం. అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు ముట్టజెబుతున్నట్టు ఎక్కడా పుకార్లు కూడా వినిపించ లేదు. ఆధిపత్య కులాల (సాధారణంగా భూస్వామ్య వర్గాలు) వారు వ్యవహరించిన తీరు తెన్నులే ఎన్నికలలో అసహ్యకరమైన పరిస్థితులు సృష్టించాయి. నిరుపేదలు, దళితులు, ఆదివాసీలు ఎవరైనా సరే భూస్వాములు ఆదేశించిన విధంగా ఓటు వేయక తప్పదు. మైనారిటీ వర్గాల వారు మౌనంగా ఉన్నా నిర్భయంగా ఉన్నారు. తమతమ సామాజిక వర్గాల పెద్దలు నిర్దేశించిన విధంగా ఓటు వేశారు. ఆ సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా జరిగాయనడంలో సందేహం లేదు. అయితే ఒక నిజమైన ప్రజాస్వామ్యంలో జరగవలసినంత స్వేచ్ఛగా అవి జరగలేదు. సరే, వర్తమానానికి వద్దాం. ఇప్పుడు ఏ వర్గం ప్రజలూ మరో వర్గం ప్రజలకు భయపడడం లేదు. ఈ రీత్యా ప్రస్తుత ఎన్నికలు మరింత ప్రజాస్వామ్యయుతమైనవి అని చెప్పక తప్పదు. పార్టీలు, అభ్యర్థుల జయాపజయాలలో కులం ఒక కీలకపాత్ర వహిస్తోంది. అయితే గతంలో వలే కాదు. వర్గం అనేది చాలావరకు ప్రాధాన్యం కోల్పోయింది. ఇప్పుడు పేదలు ఎవరూ సంపన్నులకు భయపడడం లేదు. స్వేచ్ఛగా ఓటు వేస్తున్నారు. ఇప్పటి ఎన్నికలలో కనిపిస్తున్న కొత్త వికృతాలు డబ్బు ప్రభావం, ఎన్నికల సంఘమునుపటిలా స్వతంత్రంగా వ్యవహరించడం లేదనే శంక. ఈ భావన అత్యధికులలో గట్టిగా నెలకొని ఉంది. డబ్బు ప్రభావం, ఎన్నికల సంఘం అస్వతంత్రంగా వ్య వహరించడం రెండూ ప్రజాస్వామ్యానికి తీవ్ర హాని చేసేవే. ఉదాహరణకు తమిళనాడులో ఓటర్లకు డబ్బు పం పిణీని ఈసీ అరికట్ట లేక పోయింది. ప్రతి ఓటరుకు పార్టీలుడబ్బు ఇవ్వ జూపాయి. ఓటర్లందరూ ఆ డబ్బు తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొన్న ప్రతి బహిరంగసభకు అపరిమితంగా డబ్బు ఖర్చు చేశారు. విశాల వేదికలు నిర్మించారు. ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. సభలకు జనాన్ని తీసుకువచ్చేందుకు వందలాది వాహనాలను అద్దెకు తీసుకున్నారు. వచ్చిన వారికి ఆహారంతో పాటు డబ్బు కూడా ఇచ్చారు. వాణిజ్య ప్రకటనలకు, సామాజిక మాధ్యమాల సంస్థలకు, టెలిఫోన్ కాల్స్‌కు, పెయిడ్ న్యూస్‌కు కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు. రాజకీయ పార్టీలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయన్న విషయాన్ని ఎవరూ కాదనడం లేదు. అయితేఈ ఖర్చు ఎక్కడాఖర్చుచేసినవారి ఖాతాల్లో గానీ, ఆ వ్యయాలతో లబ్ధి పొందినవారి ఖాతాల్లో గానీ లెక్కకు రావడం లేదు. పార్టీలు, అభ్యర్థులుతాము చట్టం నిర్దేశించిన విధంగా మాత్రమే ఖర్చు చేస్తున్నామని అంటున్నారు. పాత తరహా పద్ధతుల్లో ప్రచారం నిర్వహించడం, ఓట్లను అర్థించడం అనే వాటికి కాలం చెల్లిపోయింది. అసలు అవి మళ్ళీ తిరిగి వస్తాయా? ఒక ఎన్నిక ఇంకెంత మాత్రం ప్రజాస్వామ్య ఉత్సవంగా జరగడం లేదు. అది ప్రత్యేకంగా రూపకల్పన చేసిన ఒక తంతుగా మిగులుతోందే తప్ప ప్రజాస్వామ్య వేడుకగాఉండడం లేదు. భీతి గొల్పుతున్న మరొక పరిణామం ఎన్నికల సంఘం పక్షపాత వైఖరి. పోలింగ్ కేంద్రాలకు బాధ్యులైన అధికారుల, ఇవీఎమ్‌లు, వివిపాట్‌లను నిర్వహించే సాంకేతిక నిపుణులు, ఓట్ల లెక్కింపు రోజున కౌంటింగ్ సిబ్బంది కార్యదక్షత, నిజాయితీని నేనుఅభినందిస్తున్నాను. అయితే ఎన్నికల ప్రక్రియపై మొత్తంగా ఎన్నికల సంఘం పర్యవేక్షణ తీరుతెన్నుల పట్ల నాకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయి. డిఎంకె నాయకుడు ఎ.రాజా ప్రత్యర్థి పార్టీ నాయకుడిపై ఒక అనాలోచిత, అవమానకర వ్యాఖ్య చేసినందుకు ఆయన ప్రచారంపై 48 గంటల పాటు ఆంక్షలు విధించారు. అసోంలో బీజేపీ నాయకుడు హేమంత్ బిశ్వశర్మ సైతం అటువంటి అనాలోచిత, అవమానకర వ్యాఖ్య చేయడం జరిగింది. అయితే ఆయన ప్రచారంపై తొలుత 48 గంటల పాటు ఆంక్షలు విధించిన ఎన్నికల సంఘం వెన్వెంటనే ఆ ఆంక్షలను 24 గంటలకు కుదించింది! ఇది పక్షపాత వైఖరి కాదా? బెంగాల్లో మమతా బెనర్జీ చేస్తున్న ప్రతి ప్రసంగం పట్ల తీవ్ర అభ్యంతరాలువ్యక్తం చేస్తున్నారు. చట్టపరమైన చర్యలు చేపడతామని ఆమెను హెచ్చరిస్తున్నారు. ఆమెకు నోటీసులు జారీ చేస్తున్నారు. చివరకు 24 గంటల పాటు ప్రచారంలో పాల్గొన కూడదని ఆమెపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. మరి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి చేస్తున్న ప్రసంగాలు నిబంధనల పరిధిలోనే ఉంటున్నాయా? అభ్యంతరం తెలుపవలసినది వాటిలో ఏమీ ఉండడం లేదా? దీదీ ఓ దీదీ అని మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని మోదీ పరిహాస పూర్వకంగా అనడం సభ్యతగా ఉన్నదా? ప్రధానమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఒక ముఖ్యమంత్రి గురించి అలా ప్రస్తావించవచ్చా? ఒక జవహర్‌లాల్ నెహ్రూ, ఒక మొరార్జీ దేశాయి, ఒక వాజపేయి ఆ రీతిలో మాట్లాడడాన్ని నేను ఊహించలేను. అసలు బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియను 33 రోజుల పాటు 8 దశలలో నిర్వహించడం ఎంతవరకు సబబు? ఇరుగుపొరుగునే ఉన్న తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలలో మొత్తం 404 శాసనసభా స్థానాలు ఉన్నాయి. వాటన్నిటికీ ఒకే రోజున పోలింగ్ నిర్వహించారు. మరి 294 స్థానాలు ఉన్నపశ్చిమ బెంగాల్ శాసనసభకు ఎనిమిది దశలలో పోలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఏమిటి? ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి బెంగాల్‌లో ఎక్కువ రోజులపాటు ప్రచారం చేసేందుకు వీలుగానే పోలింగ్ ప్రక్రియను అన్ని రోజులపాటు సాగదీశారన్నది స్పష్టం. ఎన్నికల సంఘానికి ఇప్పుడు టిఎన్ శేషన్ లాంటి అధికారి నేతృత్వం వహించాల్సిన అవసరముంది. ధైర్యం, పట్టుదల గల శేషన్ అధికారంలో ఉన్నవారికి భయపడకుండా తన రాజ్యాంగ బాధ్యతలను సమర్థంగా నిర్వహించిన వ్యక్తి. ఎన్నికల సంఘం తీరుతెన్నులపై నేను ఇంకా పూర్తిగా ఆశలు కోల్పోలేదు. అయితే నేడు, మే 2వ తేదీ మధ్యదాని వ్యవహారశైలి ఏ విధంగా ఉండేది నిశితంగా గమనించవలసి ఉంది. ప్రజాస్వామ్య మనుగడ అనేది ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకోవడం పై ఉంది. ఎవరికి ఓటు వేయాలనే తమ నిర్ణయాన్ని ప్రజలు స్వేచ్ఛగా అమలుపరచడమనేది ఎన్నికల సంఘం స్వతంత్ర కార్యసరళిపై ఆధారపడి ఉంది.



# మాస్కాయనమ:

మాసిన గడ్డం ఇబ్బంది పెడుతుందా
పొరపాటున మీసం గీసుకుపోయిందా
లిప్‌స్టిక్ రంగు పోయిందా
ముక్కుపుడక చిన్నబోయిందా
నీకు నచ్చిన వాళ్ళ ఎదుటే
కొంటెగా నవ్వాలనుందా
గంభీరమైన సమావేశంలో
చిలిపిగా నవ్వాలని ఉందా
ఉపన్యాసాలు వింటుంటే
ఆవలింతలు వస్తున్నాయా
నీకు నచ్చని వాళ్ళను చూసి
వెక్కిరించాలని ఉందా
మూతి మూడు వంకర్లు
తిప్పాలని ఉందా
నాలుక నాలుగు వంకర్లు
సాగదీయాలని ఉందా
ముక్కు ముడుచుకోవాలని ఉందా
ఇంకెందుకు ఆలస్యం...
అన్నిటికీ ఆసరాగా మాస్కు ఉందిగా
ఏదైనా ఎప్పుడైనా చేసెయ్యొచ్చు
మొఖానికి ముసుగు ఉంటే
ఎవరికైనా ముసుగెయ్యవచ్చు
అది లేకపోతే
నీ ప్రాణానికి కూడా
తెల్లటి ముసుగు వేసుకోవొచ్చు
మాస్కు ధరిస్తే లేదు ఏ రిస్కు
మాస్కు ధరిస్తేనే నీకు కిక్కు
లేదంటే జీవితమే ఒక టాస్కు
టీకా కంటే ముందు మాస్కే ముద్దు
మాస్కో రక్షతి రక్షిత:
ఆలస్యం శానిటైజర్ విషం
సర్వేజనా మాస్కోభవంతు
మాస్కు మూలం ఇదం జగత్
శ్రీమాస్కు శుభమాస్కు అవిఘ్నమాస్కు!

# వాటర్ గేట్ దారిలో రాఫెల్ ?




సరైన వ్యక్తులు జాగరూకత, దృఢ వైఖరితో వ్యవహరించినప్పుడు కేవలం సంచలన వార్తలుగా ఉన్న ఆరోపణలు అంతిమంగా రాజకీయ చరిత్రను సృష్టిస్తాయి. అమెరికాలో వాటర్ గేట్ వ్యవహారం వలే మన దేశంలో రాఫెల్ వివాదం కొత్తచరిత్రకు దారితీయనున్నదా? ఇరవయ్యో శతాబ్ది ప్రజాస్వామిక రాజకీయాలలో వాటర్‌గేట్ వ్యవహారం ఒక అప్రతిష్ఠాకర సంఘటన. అమెరికా చరిత్రలో ఒక అధ్యక్షుడికి రాజీనామా చేయడం మినహా గత్యంతరం లేని పరిస్థితిని కల్పించిన భ్రష్ట ఉదంతమది. 'గేట్' అనే ఒక కొత్త పద ప్రత్యయాన్ని సృష్టించిన ఉదంతమది. అవినీతి కుంభకోణాన్ని సూచించేందుకు భారత్‌తో సహా ఆనాటి కొత్త పదం ఇప్పటికీ వాడుకలో ఉన్నది. ఉదాహరణ: కోల్ గేట్. 1972 వేసవిలో డెమొక్రాటిక్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రత్యర్థి రిపబ్లికన్ పార్టీ గూఢచర్యానికి పాల్పడింది. ఈ విషయం బహిర్గతమయినప్పుడు అమెరికా మీడియా తొలుత పెద్దగా పట్టించుకోలేదు. అమిత విస్మయాన్ని వ్యక్తం చేసి, రాజకీయ ప్రాధాన్యం లేని నవ్వు పుట్టించే పలాయనంగా అభివర్ణించింది. 1970 దశకపు తొలి సంవత్సరాలలో వాషింగ్టన్‌లో జరిగిన పరిణామాలకు, న్యూఢిల్లీలో ఇటీవలి సంవత్సరాలలో సంభవించిన సంఘటనలకు మధ్య పలు సమాంతరాలు ఉన్నాయి. అయితే వాటర్‌గేట్‌పై అమెరికా మీడియా తొలిస్పందనలు భారతీయ మీడియాకు తన దృష్టి కోణాన్ని సమీక్షించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. 1972 జూన్‌లో ఆ రాజకీయ గూఢచర్యం, 1974 ఆగస్టులో అమెరికా అధ్యక్ష పదవికి రిచర్డ్ నిక్సన్ రాజీనామా మధ్య రెండు సంవత్సరాలకు పైగా కాలం గడిచింది. ఈ సమయంలో వాటర్‌గేట్‌ను ఒక ముగిసిన వ్యవహారంగా, ఒక వినోదాత్మక ఘటనగా పరిగణించడం జరిగింది. 1972 నవంబర్‌లో అధ్యక్ష పదవీ ఎన్నికలను పురస్కరించుకుని జరిగిన రాజకీయ పోరాటంగా మాత్రమే భావించారు. వాటర్‌గేట్ గూఢచర్యం బయటకు పొక్కిన తొలిరోజుల్లో ఆ ఉదంతంపై వార్తాసేకరణకు నియుక్తమైన విలేఖరులలో పాత్రికేయ వృత్తిలోకి కొత్తగా ప్రవేశించిన లెస్లే స్తాహ్, 'వాషింగ్టన్ పోస్ట్' విలేఖరి బాబ్ ఊడ్‌వార్డ్ ఉన్నారు. తాను ఒక దశలో బాబ్‌తో 'ఇది ముగిసిపోయిన వ్యవహారం. మనం అందులోకి ఎంతగా వెళ్ళాలో అంతగా వెళ్ళాం. ఇక దానికి సంబంధించి కొత్త సమాచారమేదీ లభించద'ని అన్నానని లెస్లే ఒక సందర్భంలో తెలిపారు. బాబ్ వెంటనే ఇలా ప్రతిస్పందిస్తూ, 'వాటర్‌గేట్ వ్యవహారం ముగియలేదని, దానికి సంబంధించిన వార్తా సేకరణలోనే ఉండండ'ని ఆమెతో అన్నారు. అప్పట్లో రిచర్డ్ నిక్సన్ కీర్తిప్రభలు మహోజ్వలంగా వెలిగిపోతుండేవి. మావో నేతృత్వంలోని కమ్యూనిస్టు చైనాతో సంబంధాలను ఏర్పరచుకోవడంలో ఆయన సఫలమయ్యారు. ఆనాటి అంతర్జాతీయ వ్యవహారాలలో ఇదొక మౌలిక పరిణామం. ప్రచ్ఛన్నయుద్ధంలో సోవియట్ యూనియన్‌పై అమెరికా పై చేయి సాధించింది. కమ్యూనిస్టు దేశాలకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. వియత్నాం యుద్ధంలో పీకల్లోతు కూరుకుపోయి ఉన్న అమెరికా ఆ దేశం నుంచి తమ సేనలను ఉపసంహరించుకోవడం అనివార్యమయింది. ఘోర పరాజయం పాలై వియత్నాంతో వాషింగ్టన్ ప్రభువులు శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ నేపథ్యంలో 1972 అమెరికా అధ్యక్ష పదవీ ఎన్నికల ముందు వాటర్‌గేట్ ఉదంతం బహిర్గతమయింది. అమెరికా రాజకీయాలలోని నైతిక భ్రష్టత్వం ప్రపంచానికి వెల్లడయింది. అయితే పలు మీడియా సంస్థలు ఆ వ్యవహారాన్ని ఒక ప్రచార సంబంధిత ఘటనగా మాత్రమే పరిగణించాయి. తమ అభ్యర్థి విజయావకాశాలను మెరుగుపరచుకునేందుకు డెమొక్రాట్లు చివరి ప్రయత్నంగా రిచర్డ్ నిక్సన్‌పై ఈ అవినీతి ఆరోపణలను గుప్పించారని మీడియా ప్రతినిధులు, ప్రజలు భావించారు. ఇందులో నిజం లేకపోలేదు. అయితే వాటర్‌గేట్ అనైతిక, అప్రతిష్ఠాకర వ్యవహారానికి అధ్యక్షుడు నిక్సన్ స్వయంగా బాధ్యుడని డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి జార్జ్ మెక్‌గోవెర్ ఆరోపించడంతో చాలా మంది ఎడిటర్లు అసలు ఆ వ్యవహారాన్ని పూర్తిగా ఉపేక్షించారు. అధ్యక్షుడు నిక్సన్ మళ్ళీ విజయం సాధించారు. చరిత్రాత్మక మెజారిటీతో గెలుపొందారు. ఆయన అనంతరం ఇంతవరకు అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికయిన ఏ పార్టీ అభ్యర్థి కూడా నిక్సన్ నెలకొల్పిన రికార్డును అధిగమించలేకపోయారు. ఇది మీకు ఒక సుపరిచిత వ్యవహారంగా స్ఫురిస్తోందా? 2019 సంవత్సరారంభంలో రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో అవినీతి జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. బీజేపీకి చెందిన ఇద్దరు మాజీ కేబినెట్ మంత్రులు సైతం తమ పార్టీ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ రాఫెల్ అవినీతిని తన ప్రధాన ప్రచారాస్త్రంగా చేసుకున్నారు. ఇంత జరుగుతున్నా మీడియా సంస్థలు రాఫెల్ వివాదాన్ని ఎన్నికల వ్యవహారంగా మాత్రమే చూశాయి. ప్రతిపక్షాల విమర్శల కంటే అధికార పక్ష వివరణలకు అధిక ప్రాధాన్యమిచ్చాయి. రాఫెల్ యుద్ధ విమానాల తయారీ సంస్థ దసో, ఆ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం కొత్తగా కుదుర్చుకున్న ఒప్పందాన్ని కాగ్ గానీ, సుప్రీంకోర్టుగానీ నిశితంగా పరీక్షించడంలో విఫలమయ్యాయి. కాగ్ తన విధ్యుక్తధర్మాన్ని నిర్వహిం చడం నుంచి వివిధ సాకులతో తప్పించుకుంది. ఇక దేశ సర్వోన్నత న్యాయస్థానం 'ఒప్పందపు చట్టబద్ధత' కంటే న్యాయవిచారణ ప్రమాణాలకు ప్రాధాన్యమిచ్చి రాఫెల్ కేసుపై విచారణాధికారాలు తనకు లేవని అభిప్రాయపడింది. మొత్తం మీద రాఫెల్ వివాదం విషయంలో నరేంద్రమోదీ ప్రభుత్వానికి ఎలాంటి సమస్యలు తలెత్తని రీతిలోనే రాజ్యాంగ సంస్థలన్నీ వ్యవహరించాయి. రాఫెల్ ఒప్పందంలో మార్పుల విషయమై మీడియా నిశితంగా ప్రశ్నించడాన్ని మోదీ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ప్రధాని మోదీకి ఇబ్బంది కల్పించే ప్రశ్నలు ఎన్నడూ వేయని ఎబిపి స్టార్ ప్రెజంటెర్ రుబిక లియాకత్ సైతం ప్రధాని మోదీ ఆగ్రహాన్ని చవిచూడాల్సి వచ్చింది. దసోతో కుదుర్చుకున్న కొత్త ఒప్పందం అనిల్ అంబానీకి అనుకూలంగా కుదుర్చుకున్నది కాదా అని ప్రశ్నించినందుకు ఆమె తీవ్ర వ్యతిరేకత నెదుర్కోవలసివచ్చింది. ఎన్నికల్లో గెలిచిన అనంతరం ప్రభుత్వ వైఖరి మరింత కఠినమయింది. రాఫెల్ ఒప్పందాన్ని ఎన్నికల ప్రచారాస్త్రంగా చేసుకున్న రాహుల్ గాంధీని, రెండు సంవత్సరాల అనంతరం కూడా అధికారపక్షం వారు తీవ్రంగా విమర్శిస్తూనే ఉన్నారు. రాఫెల్‌ను ఒక ఎన్నికల అంశంగా, ఒక రాగా (రాహుల్ గాంధీ) అంశంగా మాత్రమే పరిగణించడమే మీడియాకు క్షేమకర విషయంగా ఉన్నది. ఒక కుంభకోణంగా లేదా నిశిత పరిశోధనకు అవకాశం గల అంశంగా భావిస్తే ఇబ్బందులు ఎదుర్కోవలసిరావడం అనివార్యమవుతోంది. కానీ నిజం దాచేస్తే దాగుతుందా? ఫ్రెంచ్ వెబ్‌సైట్ 'మీడియా పార్ట్' రాఫెల్ ఒప్పందంపై సంచలనాత్మక కథనాలను ప్రచురించింది. ఆ యుద్ధ విమానాల తయారుచేసే దసో కంపెనీ 2017లో ఒక భారతీయ మధ్యవర్తికి పదిలక్షల యూరోలను చెల్లించినట్టు వెల్లడించింది. ఆ మధ్యవర్తి గతంలో జరిగిన రక్షణ కొనుగోళ్ళ కుంభకోణాలలో కూడా నిందితుడు కావడం గమనార్హం. దసో తనకు ఇచ్చిన ముడుపులకుగాను ఒప్పంద చర్చల్లో పాల్గొన్న భారతీయ ప్రతినిధి బృందపు రహస్య డాక్యుమెంట్లను అతడు ఆ కంపెనీకి అప్పగించినట్టు మీడియాపార్ట్ ఆరోపించింది. కాప్టర్‌గేట్‌గా పేరు పొందిన ఆగస్టా వెస్ట్‌ల్యాండ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తుకు సంబంధించిన పత్రాల ఆధారంగా మీడియా పార్ట్ రాఫెల్ అవినీతిని బహిర్గతం చేయగలిగింది. రాఫెల్ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలు మీడియా పార్ట్ సంచలనాత్మక కథనాల అనంతరం, ఇంతకు ముందెన్నడూ లేని విధంగా మరింత దృఢంగా కనిస్తున్నాయి. ప్రధానమంత్రి మొదటి ప్రతివాదిగా ఒక కొత్త పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించే అవకాశం ఎంతైనా ఉంది. దీని వల్ల, గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ చేసిన ఆరోపణలు రుజువయినట్టు భావించనవసరం లేదు. అయితే ప్రధానమంత్రి కార్యాలయ నిజాయితీని సంశయించక తప్పదన్న రాహుల్ మాటలో నిజం ఉందని స్పష్టమవుతుంది. చాలా మంది భారతీయ పాత్రికేయులు ఈ విషయాలను కొట్టివేస్తారనడంలో సందేహం లేదు. రాజకీయచరిత్రలో కొన్ని సంఘటనలకు ఒక విశిష్ట చరిత్ర ఉంటుంది. ఆ సంఘనటలు సంభవిస్తున్న క్రమంలో అమిత ప్రాధాన్యం కలిగినవిగా కన్పించవు. వాటర్‌గేట్ కూడా అలాంటి సంఘటనలలో ఒకటి. వివిధ కారణాల వల్ల ఆ సంఘటనలను మనం ఎంతగా ఉపేక్షించినప్పటికీ అవి అంతిమంగా చరిత్రను సృష్టిస్తాయి. సరైన వ్యక్తులు జాగరూకత, దృఢవైఖరితో వ్యవహరించినప్పుడు కేవలం ఒక వార్తగా మాత్రమే ఉన్న ఆరోపణ అంతిమంగా రాజకీయచరిత్రను సృష్టించే పరిణామంగా సంభవించే అవకాశం మెండుగా ఉంది. దేశ హితులు ముఖ్యంగా పాత్రికేయులు ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. ముఖ్యంగా వారిని ఉద్దేశించే 'అది ముగిసిన వ్యవహారం కాదు. ఆ వార్తా సేకరణలోనే ఉండండి' అని బాబ్ ఉడ్‌వార్డ్ చెప్పి ఉంటారు.

# ప్రవేటు పాఠశాలలో కనపడని కరోనా నిబంధనలు:ఎంఐఎం నాయకులు మౌలాలి



నరసరావుపేట, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:ప్రవేటు పాఠశాలలో కరోనా నిబంధనలు కనబడటం లేదని నరసరావుపేట %వీ×వీ% పార్టీ పట్టణ అధ్యక్షులు మౌలాలి అన్నారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతు నరసరావుపేట ప్రైవైట్ పాఠశాలల్లో పాటించని కరోనా నిబంధనలు ఫలితంగా పంజా విసురుతున్న కరోనా సెకండ్ వే ప్రైవైట్ స్కూల్స్ బస్సుల్లో ఆటోల్లో విద్యార్థులు మాస్కులేకుండా ప్రయాణిచడం స్కూల్స్ కాలేజీల్లో విద్యార్థులు పక్క పక్క నే కూర్చోబెట్టడం ఇలా నిర్లక్ష్యం గా యాజమాన్యలు పట్టించుకోకపోవడం వల్లే కరోనా సెకండ్ వే సరవెగంగా విస్తరిస్తూ ఉంది అన్నారు. గుంటూరు జిల్లాలోనీ విద్యసంస్థల్లో కరోనా చాపకింద నీరులా విస్తరిస్తుందానడానికి ఉదాహరణ గుంటూరు పట్టణం లో రెండు పాఠశాలల్లో ఉపాధ్యయూలు కరోనా తో పోరాడి చివరకు మరణించారు , ఇపూరు మండలం లో ఉన్న మోడల్ స్కూల్ లో ఐదు గురు విద్యార్థులకు పాజిటివ్ వచ్చింది ప్రభుత్వ మరియు ప్రైవైట్ పాఠశాలల్లో మరియు కళాశాలల్లో భాతిక దూరం శ్యానిటైజేషన్ మాస్క్ ధారణ తూ తూ మంత్రం గా అమలు చేస్తున్నారు ఇలా ఉంటె ముందు ముందు తీవ్ర పరిణామాలు విద్యార్థులతల్లి తండ్రులు చూడవలసిన ఉంటుందని మౌలాలి ఆవేదం వ్యక్తం చేశారు. ఇప్పటికి తెలంగాణ ప్రభుత్వం 10.%ఒ౯% పరీక్ష లతో పాటు ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్ష లు రద్దు చేసిందని అలానే సెకండ్ ఇయర్ పరీక్షలు సైతం వాయిదా వేసిందని గుర్తు చేశారు ఒకవైపు దేశంలో మూడు రోజుల్లో రెండు లక్షలా కరోనా కేసులు నమోదై అందలోన కలిగిస్తుంటే నరసరావుపేట ప్రైవేట్ కాలేజ్ లు పాఠశాలలు మటుకు వారి ఫీజులకోసం కరోనా సెకండ్ వే నీ సైతం లెక్క చేయకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలగజేసుకొని పాఠశాలల్లో కరోనా నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎం ఐ ఎం పార్టీనరసరావుపేట పట్టణ అధ్యక్షులు మౌలాలి కోరెరు

## పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక అర్చన

బెల్లంకొండ, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:జనసేనపార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు కరోనా మహమ్మారి నుంచి త్వరగా కోలుకోవాలని కోరుతూ బెల్లంకొండ అడ్డరోడ్డు వద్ద వేంచేసిఉన్న శ్రీ కోళ్లురు ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో కోట్లాది అభిమానుల హృదయాల్లో కొలువైన ఆరాధ్యదైవం మన జనసేనాని గోత్ర నామాలతో ప్రత్యేక అర్చన కార్యక్రమం జరిపించటం జరిగింది. పవర్ స్టార్ ర్ ఆర్ పవన్ కళ్యాణ్ కరోన మహమ్మారి తో జయించి త్వరగా తమ మధ్యకు రావాలని అభిమానులు ఆ ఆంజనేయ స్వామికీ వేడుకున్నారు ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తోట.నరసయ్య గారు,కేదారి.రమేష్,అంచుల.అనేశ్ మరియు యర్రంశెట్టి.రామకృష్ణ బెల్లంకొండ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమాని షేక్ భూరి ,జనసైనికులు,అభిమానులు పాల్గొన్నారు...

## తిరుపతిలో తేడా కొడితే..

తిరుపతి, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:సీపీలో ఏడుగురు ఎమ్మెల్యేలు, ఏడుగురు మంత్రులకు టెన్షన్ పట్టుకుంది. తిరుపతి ఉప ఎన్నికలో గెలుపును పక్కన పెట్టి మెజారిటీని జగన్ చూస్తుండటంతో వీరంతా రేయినకా పగలనకా చెమటోడ్చారు. తిరుపతి ఉప ఎన్నికల్లో విజయం ఎప్పుడో తేలిపోయిందన్నది వైసీపీ చీఫ్ జగన్ భావన. అయితే జాతీయ స్థాయిలో తిరుపతి పేరు మార్మోగాలంటే మెజారిటీ ఒక్కటే మార్గమని ఆయన మంత్రులకు, ఎమ్మెల్యేలకు సూచించారు.తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో తిరుపతి, సత్యవేడు, శ్రీకాళహస్తి, గూడూరు, సర్వేపల్లి, వెంకటగిరి, సూళ్లూరుపేట నియోజవర్గాలున్నాయి. ఈ నియోజకవర్గాల్లో వైసీపీ ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒక్కొక్క నియోజకవర్గంలో డెబ్బయి నుంచి ఎనభై వేల వరకూ మెజారిటీ రావాలన్న లక్ష్యంగా జగన్ విధించారు. దీంతో ఎమ్మెల్యేలు అంత మెజారిటీ వస్తుందా? రాదా? అన్న టెన్షన్ లో వైసీపీ ఎమ్మెల్యేలున్నారు.ముఖ్యంగా తిరుపతి నియోజవర్గంలో భూమన కరుణాకర్ రెడ్డి ఉన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇక్కడ టీడీపీ అభ్యర్థికే మెజారిటీ వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లోనూ భూమనకు అతి తక్కువ మెజారిటీ వచ్చింది. దీంతో భూమన కరుణాకర్ రెడ్డి రేయింబవళ్లూ తిరుగుతున్నారు. అలాగే గూడూరు నియోజకవర్గంలోనూ సిట్టింగ్ ఎమ్మెల్యే వరప్రసాద్ పై సొంత పార్టీలోనే అసంతృప్తి ఉంది. ఇక్కడ కూడా వైసీపీ నాయకత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది.ఇక ఏడు నియోజకవర్గాలకు జగన్ మంత్రులను ఇన్ ఛార్జులుగా నియమించారు. బాలినేని శ్రీనివాసరెడ్డి, పేర్ని నాని, కొడాలి నాని, ఆదిమూలపు సురేష్, అనిల్ కుమార్ యాదవ్, మేకపాటి గౌతం రెడ్డి, కురసాల కన్నబాబులను నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులుగా నియమించారు. దీంతో వీరు ఇక్కడే మకాం వేసి ప్రచార బాధ్యతలను చేపట్టారు. వీరంతా కూడా టెన్షన్ లోనే ఉన్నారు. మొత్తం మీద తిరుపతి రిజల్ట్ అనేక మంది వైసీపీ నేతల భవిష్యత్ ను మార్చబోతుందన్న కామెంట్స్ పార్టీలో వినపడుతున్నాయి.

# మళ్లీ మొదటికొచ్చిన కడప స్టీల్ ప్లాంట్ కథ

కడప, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:ఏపీలో నెల రోజులుగా రెండు స్టీల్ ప్లాంట్ వార్తలు పతాక శీర్షికల్లో నిలిచాయి. ఆంధ్రులకు సెంటిమెంట్‌గా ఉంటూ వస్తోన్న విశాఖ ఉక్కును కేంద్రం ప్రైవేటీకరణ చేస్తున్నట్టు చెప్పినప్పటి నుంచి స్థానికంగా పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేయాలని స్థానికంగా నిరసన దీక్షలు కంటిన్యూ అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ప్రజాగ్రహం వ్యక్తమైంది. ఈ స్టీల్ ప్లాంట్ కథ ఇలా ఉండగానే ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా కడపలో కడప స్లీట్ ప్లాంట్ తెరమీదకు వచ్చింది. ఈ స్టీల్ ప్లాంట్ కథ నెలరోజుల్లోనే కంచికి చేరిపోయింది. విచిత్రం ఏంటంటే ఫిబ్రవరి 22వ తేదీ వరకు ఎంతో సూపర్ డూపర్ అనుకున్న కంపెనీ కేవలం నెల రోజుల్లోనే ఎలా దివాళా తీసిందో కూడా ఎవ్వరికి అర్థం కావడం లేదు.అసలు కథలోకి వెళితే దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి తొలిసారి సీఎం అయినప్పుడే కడప స్టీల్ ప్లాంట్ తెరమీదకు వచ్చింది. అప్పుడే దీనిని పూర్తి చేయాలని అనుకున్నారు. ఆ తర్వాత వైఎస్ మరణాంతరం ఈ ప్రాజెక్టు అటకెక్కేసింది. మధ్యలో టీడీపీ హయాంలోనూ మాటల వరకే తప్ప చేతలు జరగేదు. ఇక గత ఎన్నికల ప్రచారంలో.. అంతకు ముందే కడప స్టీల్ ప్లాంట్ పూర్తి చేసి జిల్లాలో వేలాది మందికి ఉద్యోగాలు ఇస్తామని పదే పదే చెపుతూ వచ్చారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యి రెండేళ్లయ్యింది.ఇప్పటి వరకు ఈ స్టీల్ ప్లాంట్ గురించి పట్టించుకోలేదు. ఎప్పుడు అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం తెరమీదకు వచ్చిందో వెంటనే కడప స్టీల్ ప్లాంట్ తెరమీదకు తెచ్చారు. వాస్తవానికి విభజన చట్టం ప్రకారం కడప స్లీట్ ప్లాంట్‌ను పూర్తిగా కేంద్రం నిధులతోనే నిర్మించాలి. కాని నాడు చంద్రబాబు.. ఇప్పుడు జగన్ ఇద్దరూ సైతం ఈ ప్రాజెక్టును తాము నిర్మించుకుంటామని గొప్పలు చెప్పుకున్నారే తప్పా పనులు పూర్తి చేయలేదు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 22నే ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో లిబర్టీ స్టీల్ ప్లాంట్ భాగస్వామ్యంతో దీనిని నిర్మించాలని ఓకే చేశారు.ఇందుకోసం ఏకంగా రు. 10082 కోట్లు ఖర్చు చేస్తున్నామని? త్వరలోనే స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి వేలాది మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. కట్ చేస్తే మార్చి 31కే సీన్ రివర్స్ అయ్యింది. కడప స్టీల్ ప్లాంట్ కథ కంచికి చేరిపోయింది. లిబర్టీ స్టీల్ ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగోలేదని.. ఇప్పుడున్న పరిస్థితుల్లో




ఆ కంపెనీ స్టీల్ ప్లాంట్‌లో భాగస్వామ్యంగా ఉన్నా ఉపయోగం లేదని ఏపీ పరిశ్రమలు, ఐటి శాఖ ల మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ప్రకటించారు. ఈ కంపెనీలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని పక్కన పెట్టేశామని ఆయన చెప్పారు. దీంతో అందరూ అవాక్కైపోయారు.నెల రోజుల క్రితం వరకు ప్రభుత్వం ఈ కంపెనీ గురించి ఎంతో గొప్పగా చెప్పి అప్పుడే ఎలా ? ప్లేటు ఫిరాయించిందా ? అని షాక్ అయ్యారు. ఇక ఈ స్టీల్ ప్లాంట్‌ను ఎల్ 2 కంపెనీతో కలిసి ముందుకు వెళ్లాలా ? లేదా ప్రభుత్వమే సొంతంగా నిర్మించాలా ? అని ఆలోచన చేస్తున్నట్టు కూడా ఆయన ప్రకటించారు. ఏదేమైనా కడప స్లీట్ ప్లాంట్ ఇప్పట్లో ముందుకు కదిలేలా లేదు

# కమలం నేతలు...నేల విడిచి సాము

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:అనుభవం అయితే కానీ తెలియదు అని అందుకే అంటారు. ఈ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ కొన్ని దశాబ్దాల పాటు ఏలింది. ఆ సమయంలో వేరే పార్టీ కూడా దరిదాపుల్లో లేకుండా పోయింది. దాంతో వ్యవస్థలను గుప్పిట పట్టేసి కాంగ్రెస్ ఒక విధంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది. ఆ సమయంలోనే ఎమర్జెన్సీ విధించారు. నాడు కాంగ్రెస్ కి వ్యతిరేకంగా లెఫ్ట్ రైటూ సహా అన్ని పార్టీలూ కలసి పోరాడాయి. ఇక జనసంఘ్ ఇతర పార్టీలన్నీ కలసి జనతా పార్టీగా అవతరించి కాంగ్రెస్ కి తాము ఆల్టర్నేషన్ అని చెప్పాయి. అంతే కాదు కాంగ్రెస్ తప్పులు చేయమని కూడా గట్టిగా ఒట్టేశాయి. జనతా పాలన కూడా ఒక విధంగా బాగానే సాగింది. కాంగ్రెస్ ఎత్తులకు చిత్తు అయి మూడేళ్ళకే జనతా ఏలుబడి అలా కూలబడిపోయింది. 1980 నాటికి దేశంలో బీజేపీ పేరిట కొత్త పార్టీ ఆవిర్భవించింది. తాము తేడా పార్టీ అని బీజేపీయే చెప్పుకుంది. కాంగ్రెస్ దుష్ట పాలనను తాము దూరం చేస్తామని శపధం చేసి అధికారంలోకి వచ్చింది. ఇపుడు దేశంలో చూస్తే రెండవమారు మోడీ ప్రధానిగా ఉన్నారు. ఇపుడు బీజేపీ తీరు చూస్తే నాటి ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన గుర్తుకు వస్తోంది అని ప్రత్యర్థులు అంటున్నారంటే తేడా గల పార్టీ తీరు ఇదేనని జనాలు అనుకోవాల్సివస్తోంది. ఇపుడు కాకపోతే మరెప్పుడు అన్నట్లుగా బీజేపీ దూకుడు మీద ఉంది. దేశంలో మోడీ ఉండగానే అధికారంలోకి రావాలి అంతే అని ప్రతిన పూనినట్లుగా ఉంది. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ నేతల మాటలు కోటలు దాటుతున్నాయి. ఇంకా చెప్పాలంటే ప్రజాస్వామ్య స్ఫూర్తిని కూడా వీడి మరీ వితండ వాదననే చేస్తున్నారు. కేసీఆర్ ను జైలు లో పెడతామని నాగార్జున సాగర్ ఉప ఎన్నికల వేళ తెలంగాణా బీజేపీ ప్రెసిడెంట్ బండి సంజయ్ అంటే ఏపీలో తిరుపతి ఎన్నికల వేళ ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జి సునీల్ డియోధర్ జగన్ ఏ క్షణమైనా జైలుకు పోతారు అన్నట్లుగా వార్తలు వచ్చాయి. అంటే ఇక్కడ కోర్టులతో జనాలతో సంబంధం లేకుండా బీజేపీ తలచుకుంటే ఎవరినైనా జైలుకు పంపించేస్తుందా అన్న సందేహం జనాలకు కలుగుతోంది అంటే తప్పు లేదు కదా.బీజేపీ నేల విడిచి సాము చేయాలనుకుంటే తెలుగు రాష్ట్రాల్లో అధికారం ఇంకా దూరంగానే జరుగుతుంది. ప్రజా సమస్యలపైన పోరాటం చేయడం జనాలకు దగ్గరగా ఉండడం నేర్చుకుంటేనే అధికారం దక్కేది. అంతే తప్ప పదవిలో ఉన్న వారి మీద కేసులు పెడతామని, వారి బలహీనతల మీద దెబ్బ కొడుతూ పీఠానికి బాటలు వేసుకుంటామని కలలు కంటే మాత్రం కమలనాథులకు కలత తప్ప వేరేది దక్కదు అంటున్నారు. ఏది ఏమైనా బీజేపీకి కూడా అధికార మత్తు ఈ స్థాయిలో ఉందా అన్నదే జనాలు విస్తుబోతూ చూస్తున్న నిజం.

# భారత్ లో భారీగా కేసులు

### ఎగుమతి దేశాల్లో టెన్షన్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:నిన్నమొన్నటి వరకూ ప్రపంచ దేశాలు అన్నింటికీ కోవిడ్ వ్యాక్సిన్ డొసులను లక్షలాదిగా బహుకరించడమో లేదా అమ్మడమో చేసిన భారత్ కు ఇప్పుడు ఇంట గెలిచి రచ్చ గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్కసారిగా తాజాగా కోవిడ్ కేసులు దేశవ్యాప్తంగా ప్రబలడంతో సొంత అవసరాలకే ఈ వ్యాక్సిన్లు సరిపోని పరిస్థితిని భారత్ ఎదుర్కొంటోంది. ఒక్కసారిగా కథ అడ్డం తిరగడంతో కోవిడ్ వ్యాక్సిన్ ఎగుమతులను, విక్రయాన్ని భారత్ నిలిపి వేయడంతో ప్రపంచ దేశాలలో ఆందోళన మొదలైంది. నిన్న మొన్నటి వరకూ ఈ వ్యాక్సిన్ ఎగుమతి చేసిన భారత్ కు దాన్ని దిగుమతి చేసుకునే పరిస్థితి తలెత్తడం చాలా చెశాలకు మింగుడు పడటం లేదు.ప్రపంచంలో రెండవ అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉన్న భారత్ లో ఇప్పుడు ఈ వ్యాక్సిన్ కొరత పెద్ద సమస్యగా మారుతోంది. గురువారం ఒక్క రోజులోనే రెండు లక్షలకు పైగా కోవిడ్ కేసులు తలెత్తడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో భారత్ ఈ వ్యాక్సిన్ ను దిగుమతి చేసుకుంటున్నది. దేశీయంగానే వ్యాక్సిన్ తయారు చేస్తున్నప్పటికీ కూడా పెరుగుతున్న కేసుల తీవ్రత నేపథ్యంలో వీటి పరిమాణం ఎంత మాత్రం సరిపోవడంలేదు. రోజూవారీ కేసులు పెరగడంతో పాటు ఆసుపత్రులు కూడా క్రిక్కిరిసి పోవడంతో అన్ని విధాలుగా కొరత పరిస్థితిని భారత్ ఎదుర్కొంటున్నది. తక్షణ ప్రాతిపదికన ఈ వ్యాక్సిన్ దిగుమతి చేసుకునే విధంగా నియమాలను సడలించింది. గతంలో ఫైజర్ వంటి విదేశీ మందుల కంపెనీలను తిరస్కరించిన భారత్ కు ఇప్పుడు దిగుమతులు శరణ్యం కావడంతో మార్గాంతరంపై దృష్టి పెట్టింది. భారత్ కు చిరకాల మిత్ర దేశమైన రష్యా కు చెందిన స్పుత్నిక్ వ్యాక్సిన్ ను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకునేందుకు సన్నద్ధమవుతోంది. ఒక్కసారిగా పరిస్థితితులు తారుమారు కావడంతో దేశీయంగా కోవిడ్ ను ఎదుర్కొనే ప్రయత్నాలు మందకొడిగా సాగే అవకాశం కనిపిస్తోంది దాదాపు 60 పేద దేశాలలో భారత్ సారధ్యంలో జరుగుతున్న వ్యాక్సిన్ కార్యక్రమానికి గండిపడే అవకాశం కనిపిస్తోంది. కోవాక్స్ కార్యక్రమాన్ని ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు మందులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ, గావి వ్యాక్సిన్ కూటమి చేపట్టింది.అయితే భారత్ నుంచి భారీ పరిమాణంలో ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందనే నమ్మకంతోనే కోవాక్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఔషధాల రంగంలో ఆసియా ఖండంలోనే బలమైన శక్తిగా ఉన్న భారత్ తమను ఈ ఆపద సమయంలో ఆదుకుంటుందని ఎన్నో దేశాలు ఆశించాయి. కానీ ఇప్పుడు భారత్ కే వాటిని దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ నెలలో ఇప్పటివరకు 1.2 మిలియన్ వ్యాక్సిన్ డోసులనే భారత్ ఎగుమతి చేసింది. ఈ ఏడాది జనవరి మార్చి మధ్య దాదాపు 64 మిలియన్ డోసులను ఎగుమతి చేసిన భారత్ సొంత అవసరాలపైనే దృష్టి పెట్టడం, దీనిపై ఆధారపడిన దేశాలలో ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం దేశంలో ఎమర్జెన్సీ తరహా పరిస్థితి ఉన్నందువల్ల దేశీయ అవసరాలకే మందులు సరిపోవడం లేదని ఎగుమతులపై ఇతర దేశాలకు ఎలాంటి హామీలు ఇవ్వలేమని ఓ అధికారి వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో వ్యాక్సిన్ ను భారత్ దిగుమతి చేసుకోవలసి రావడం అనివార్యమైందని పేర్కొన్న ఓ అధికారి ''మా అవసరాలే తీరనప్పుడు ఇతర దేశాలకు ఎలా ఎగుమతి చేస్తాం'' అని వ్యాఖ్యానించారు.

# వైసీపీ గూటికి బంగారు...

ఏలూరు, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:బంగారు ఉషారాణి. 2009 ఎన్నికల్లో నాటి ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనం సృష్టించిన నాయకురాలు. అప్పటి వరకు పెద్దగా ఎవరికీ తెలియని కాంగ్రెస్ నేత అయిన ఉషారాణి.. ఆ ఎన్నికల్లో మాత్రం ఎవరూ చేయని సాహసం చేసి.. ఏకంగా ప్రజారాజ్యం వ్యవస్థాపకుడు, మెగాస్టార్ చిరంజీవిపై పోటీ చేసి.. పాలకొల్లు నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. అంతకు ముందే ఆమె పాలకొల్లు మునిసిపల్ చైర్మన్‌గా పనిచేశారు. వైశ్య సామాజిక వర్గంలో ఆమె ఫైర్‌బ్రాండ్ నాయకురాలుగా గుర్తింపు పొందారు. వాస్తవానికి అప్పట్లో చిరంజీవిపై పోటీ చేసేందుకు నాయకులు వెనక్కి తగ్గారు.. అయితే. ఉషారాణి మాత్రం ముందుకు వచ్చి.. తాను పోటీ చేస్తానని చెప్పడంతో పాటు.. నాడు వైఎస్ ముందు సవాల్ చేసి మరీ చిరంజీవిని ఓడించారు.పాలకొల్లు నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గాలను కాదని మరీ ఉషారాణి టిక్కెట్ తెచ్చుకుని చిరంజీవిని సొంత గడ్డమీదే ఓడించారు. మరో సంచలనం ఏంటంటే.. స్థానికంగా బలంగా ఉన్న శెట్టి బలిజ, కాపులను కూడా కాదని.. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఏఎంసీ చైర్మన్ పదవి ఇచ్చి అందరూ ముక్కున వేలేసుకునేలా చేశారు. వైఎస్ అకాల మరణంతో తర్వాత రోశయ్య సీఎం అయిన తర్వాత మంత్రి వర్గంలో చోటు కల్పిస్తారని అనుకున్నారు. కానీ? రాలేదు. రోశయ్య వైశ్య సామాజిక వర్గం నుంచి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉషారాణి హవా కొనసాగింది.అనంతరం కిరణ్ కుమార్ సర్కారులోనూ మంత్రివర్గంలో మార్పులు జరిగినప్పుడు ఆమెకు మళ్లీ అవకాశం వస్తుందని అనుకున్నారు.కానీ.. అప్పుడు కూడా రాలేదు. ఇక, అప్పటి నుంచి కాంగ్రెస్‌లోనే ఉన్నప్పటికీ.. రాష్ట్ర విభజన నేపథ్యంలో సైలెంట్ అయ్యారు. గత ఎన్నికలకు ముందే ఆమెకు వైసీపీ నుంచి ఆహ్వానాలు అందినా సైలెంట్ అయ్యారు. మళ్లీ ఉషారాణి రాజకీయంగా యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజాదరణలేని కాంగ్రెస్‌లో ఉండే కన్నా.. వైసీపీలోకి వెళ్లడం ద్వారా తన ఫ్యూచర్ బాగుంటుందని ఆమె భావిస్తున్నట్టు తెలుస్తోంది.వైసీపీ చెంత చేరేందుకు ఆమె ప్రయత్నాలు కూడా ప్రారంభించారని సమాచారం. ప్రస్తుతం వైసీపీలో వైశ్య సామాజిక వర్గానికి చెందిన నేతలు తక్కువగా ఉన్నారు. పైగా ఈ



వర్గంలో మహిళా నేతలకు పార్టీలో లోటు ఉంది. అందుకే ఆమె తన పొలిటికల్ రీ ఎంట్రీకి ఇదే సరైన సమయం అని భావిస్తున్నారట. అయితే ఊరికే పార్టీలో చేరడం కంటే.. ఏదైనా హామీతో పార్టీ మారితే కాస్త గుర్తింపు ఉంటుందన్న ఆలోచన ఉండడంతోనే ఉషారాణి వైసీపీ ఎంట్రీ లేట్ అవుతున్నట్టు తెలుస్తోంది.

# ఏపీలో షర్మిల పార్టీ..?



విజయవాడ, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:వైఎస్ షర్మిల తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు సంచలనంగా మారారు. తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్)తో ఢీ అంటే ఢీ అనే స్థాయిలో పోరు మొదలుపెట్టారు. తెలంగాణ రాజకీయాల్లోకి ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చినా.. తన అన్న వైఎస్ జగన్ రాజకీయ పార్టీ ప్రారంభించిన కొత్తల్లో అనుసరించిన విధానాన్నే ఫాలో అవుతున్నారు. ఏ మాత్రం గ్యాప్ లేకుండా రాజకీయ కార్యకలాపాలు చేపట్టి.. రాష్ట్రం మొత్తం తనవైపు చూసేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు మద్దతుగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో 72 గంటల పాటు దీక్షకు దిగారు. ఈ సందర్భంగా ఆమెను బలవంతంగా అక్కడి నుంచి తరలించడం, ఆమె జాకెట్ చిరిగిపోవడం సంచలనమైంది. తెలంగాణ రాష్ట్రం మొత్తం వైఎస్ షర్మిల వైపు చూసింది. అయితే వైఎస్ షర్మిల రాజకీయంగా ఎవరికీ అంతుచిక్కని రాజకీయ వ్యూహాలు ఎక్కుపెడుతున్నారు. మొదట్లో షర్మిల పార్టీ వెనుక ఉండి నడిపిస్తోంది తన అన్న జగన్మోహన్ రెడ్డినే అన్న ప్రచారం సాగింది. షర్మిల పార్టీ పెడుతున్నట్లు ప్రకటించడానికి ముందు ఇదే విషయాన్ని కీలక నేత కొండా రాఘవరెడ్డి కూడా చెప్పారు. ఈ సంఘటనతో తన అన్న సీఎం జగన్‌తో వైఎస్ షర్మిలకు విబేధాలు ఉన్న మాట వాస్తవమేనా? అన్న చర్చ మొదలైంది. అన్నపై కోపంతోనే తెలంగాణలో పార్టీ పెట్టారా అనే చర్చలు షురూ అయ్యారు. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు గోదావరి జిల్లాకు చెంది దళిత క్రైస్తవ నాయకులు ఇటీవల చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే 'మహాసేన' అనే సంస్థ నాయకుడు రాజేష్ సరిపెల్ల తన బృందంతో కలిసి వైఎస్ షర్మిల భర్త బ్రదర్ అనిల్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ షర్మిల పార్టీ ఏర్పాటుపై చర్చించినట్లు రాజేష్ వెల్లడించారు. ఈ ప్రతిపాదనకు బ్రదర్ అనిల్ దీనికి కాస్త సమయం కావాలని చెప్పారని వెల్లడించారు. అంటే, ఆంధ్రప్రదేశ్‌లో షర్మిల పార్టీ ఏర్పాటుకు కాస్త టైం ఉందని బ్రదర్ అనిల్ చెప్పారే గాని, ఈ విషయాన్ని తిరస్కరించలేదని పలువురు కోట్ చేస్తున్నారు. తన అన్న జగన్మోహన్ రెడ్డితో నిజంగానే విభేదాలు ఉంటే, ఒకవేళ వాటికి చెక్ పెట్టకపోతే.. భవిష్యత్తులో కచ్చితంగా ఏపీలో కూడా షర్మిల పార్టీ ఏర్పాటు చేస్తారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇక, ఏపీలో క్రైస్తవుల సమస్యలపై దూకుడుగా వెళ్లే 'మహాసేన' వంటి సంస్థ నేతలతో స్వయంగా మత ప్రచారకుడైన బ్రదర్ అనిల్ భేటీ కావడం ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి, 'మహాసేన' రాజేష్.. 2019 ఎన్నికల సమయంలో వైసీపీకి మద్దతు ఇచ్చినా.. ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన జరిగిన పరిణామాల నేపథ్యంలో సీఎం జగన్‌కు వ్యతిరేకంగా గళం విప్పారు. పలు కేసుల్లో జైలుకు వెళ్లారు. సీఎం జగన్‌ను ఇంతగా వ్యతిరేకిస్తున్న రాజేష్.. బ్రదర్ అనిల్‌తో భేటీ కావడం కూడా సంచలనంగా మారింది. రాజకీయం విషయం పక్కనబెడితే అనిల్ అన్న దేవుడి పేరుతో వ్యాపారం చేసే వ్యక్తికాదు. చాలామందికి సహాయం చేసే వ్యక్తి అందుకే ఆయనంటే మాకు అభిమానం. ఇక విషయాని కొద్దాం. తెలంగాణాలోనే కాకుండా ఆంధ్రాలో కూడా బీజేపీ కి ఎదురునిలిచే దమ్మున్న పార్టీ లేదు. మహాసేనని పార్టీగా మారుస్తాం.. మాకు తగినన్ని సీట్లు కేటాయిస్తే షర్మిళ గారి పార్టీని ఆంధ్రా తెలంగాణాల్లో కూడా ఖచ్చితంగా అధికారంలోకి తీసుకొచ్చేందుకు మా శక్తివంచన లేకుండా కృషిచేస్తాం" అని అనిల్ అన్న దృష్టిలో పెట్టాము. దానికి ఆయన కాస్త సమయం కావాలని చెప్పారు. నిజానికి ఆంధ్రాలో షర్మిళగారికి విపరీతమైన ఫాలోయింగ్ వుంది. అలాంటి వ్యక్తి ఆంధ్రాలో ప్రస్థానం మొదలుపెడితే రాజకీయ సమీకరణాలు తారుమారవుతాయి .షర్మిళ లో రాజశేఖర్ రెడ్డి కొట్టొచ్చినట్టు కనిపిస్తారు. పాదయాత్ర సమయంలో షర్మిళ గారి మాటలకి ప్రజలు ముగ్ధులైపోయారు. ఇప్పుడు కూడా ఆవిడ ఆంధ్రాలో తిరిగితే ప్రజలు నీరాజనాలు పడతారు. నేను ఎవరిమీదో కోపంతో ఇలా రాయలేదు. క్రికెట్‌లో ఇండియా బంగ్లాదేశ్ పై నెగ్గితే కిక్కుండదు.. పాకిస్థాన్ పై నెగ్గితేనే అసలైన కిక్కు. అలాగే షర్మిళ పార్టీ తెలంగాణాలో తెరాస, బీజేపీ తో తలపడితే కిక్కుండదు. ఆంధ్రాలో టీడీపీ, జనసేన+ బీజేపీ వంటి ఉద్దండులతో కూడా పోటీపడి గెలిస్తేనే అసలైన కిక్కు.

## 2014.. కాంబో 2024 లో రిపీట్.. ?


విజయవాడ, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:ఏపీలో ఎలాగైనా 2024 ఎన్నికల్లో వైసీపీని దించేయాలని చంద్రబాబుకు కసి ఉంది. ఆయన కంటే పదింతల కసి టీడీపీ అభిమానులకు, వివిధ రంగాల్లో ఉన్న ఆ సామాజికవర్గం ప్రముఖులకు కూడా ఉంది. వారంతా కూడా తిరిగి టీడీపీని ఎలా నిలబెట్టాలి అన్న దాని మీద అతి పెద్ద పరిశోధనలే చేస్తున్నారు. వారికి జగన్ తో రాజకీయ వైరం కంటే కూడా ఇంకా ఎక్కువ శత్రుత్వమే ఉందనిపిస్తోంది. అదే సమయంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే దక్కే ప్రయోజనాలు, కంఫర్టబిలిటీ వేరు అన్నది కూడా బాగా తెలుసు. ఇక ఏపీలో మూడు పార్టీల కలయిక మీద జోరుగా చర్చ సాగుతోంది. అవి టీడీపీ, బీజేపీ, జనసేన. ఈ పార్టీలకు పెద్దన్నలా టీడీపీ ఉండాలి. జూనియర్ పార్టనర్స్ గా ఆ రెండూ చేతులు కలపాలి. ఈ మూడు పార్టీలు కలిస్తే గెలుపు మూడ్ వస్తుందని, స్పీడ్ కూడా పెరుగుతుందని టీడీపీని అభిమానించే వారి ఆలోచనగా ఉంది. అయితే ఈ కాంబో ఏమీ కొత్తది కాదు, 2014 నాటిదే. ఇంకా చెప్పాలంటే పాతదే. జనాలు కూడా ఒకసారి మెచ్చి అందలం ఎక్కించిన ఈ కాంబో సీక్వెల్ అంటే ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి. ఏపీలో చూసుకుంటే బీజేపీ ఒంటరిగా ఎదగాలని అనుకుంటోంది. ఆ పార్టీ ముందు ఎలిమినేట్ చేయాలనుకుంటోంది టీడీపీని, అంటే 2024 ఎన్నికల నాటికి ప్రధాన ప్రతిపక్ష స్థానానికి, 2029 నాటికి అధికారంలోకి రావాలని బీజేపీ ఆలోచనగా చెబుతున్నారు. ఈ పోరాటానికి తనకు చేదోడుగా జనసేనను ఆ పార్టీ ఎంచుకుంది. అదే సమయంలో టీడీపీని దూరం పెడుతోంది. ఇక జనసేన తీరు చూస్తే బీజేపీ కంటే కూడా టీడీపీ బెస్ట్ అని భావిస్తోంది. టీడీపీ అయితే ముగ్గురూ కలసి ముగ్గులోకి దూకాలని గట్టిగా కోరుకుంటోందిఇక బీజేపీ తీరు చూస్తే వద్దు అంటూనే కావాలంటుంది. అది రాజకీయాల్లో ఉండాల్సిన ప్రథమ లక్షణమే. అందువల్ల ఈనాడు టీడీపీని దూరం పెడుతున్నా ఎన్నికలు తరుముకువచ్చే వేళ ఉనికి చాటుకోవడానికైనా ఆ పార్టీతో పొత్తుకు సై అంటుందన్న విశ్లేషణలూ ఉన్నాయి. మరో వైపు టీడీపీకి కావాల్సింది ఇదే. బీజేపీకి తెలుగు రాష్ట్రాల్లో ఎంతలా ఆశలు అణగారిపోతే అంతలా తన దగ్గరకు వస్తుందని, అపుడు బేషరతుగా మిత్రుడిని చేసుకోవచ్చునని ఎదురుచూస్తోంది. మొత్తానికి మూడు పార్టీల కలయిక అన్నది కొత్తా కాదు వింతా కాదు, ఈ మూడూ కలసినా వైసీపీని ఢీ కొట్టి అధికారంలోకి వస్తాయన్న పూర్తి నమ్మకం కూడా ఎవరికీ లేదు ఎందుకంటే 2014 వేరు, 2024 వేరు కాబట్టే.

## నైరాశ్యంలో టీడీపీ కేడర్


కాకినాడ, ఏప్రిల్ 17,:గుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నడూ లేని విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించారు. అయితే అక్కడక్కడ అసంతృప్తి కొంత విన్పిస్తున్నా వారంతా పార్టీని వీడి వెళ్లిపోయేవారు కాదు. తమ క్యాడర్ ను నిలుపుకునే ప్రయత్నంలో భాగంగానే జ్యోతుల నెహ్రూ, అశోక్ గజపతి రాజు వంటి నేతలు తమ అసంతృప్తిని వ్యక్తం చేసి ఉండవచ్చు. రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ఇదే పరిస్థి?తి ఉన్నా నేతలెవ్వరూ బయటపడలేదు. అయితే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడాన్ని ప్రస్తుతానికి పక్కన పెడితే చంద్రబాబు రాజకీయ జీవితంలో ఇది మచ్చగానే మారుతుంది. కిందిస్థాయి క్యాడర్ కు చంద్రబాబు నాయకత్వంపై నమ్మకం పోతుందన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. ఎన్నికల్లో గెలుపోటములు సర్వసాధారణం. అయితే అధికార పార్టీకి భయపడి అసలు పోటీ చేయకపోవడమే భారీ తప్పిదమని నేతలు అంతర్గత సంభాషణల్లో అంగీకరిస్తున్నారు. చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకున్నా తాను అనుకున్నదే చేస్తారు. అయితే దానికి ముందు డ్రామా నడుస్తుంది. అనుకూల పత్రికల ద్వారా తన నిర్ణయాన్ని లీకులుగా వదులుతారు. పొలిట్ బ్యూరో సమావేశం ఏర్పాటు చేసి అక్కడ మమ అనిపించారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా కూడా ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులతో చంద్రబాబు మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇందులో అనేక మంది తాము పోటీ చేయాలని భావిస్తున్నామని చెప్పినా చంద్రబాబు పోటీకి విముఖత చూపారు. అయితే ఇది భవిష్యత్ లో పార్టీకి ఇబ్బంది అవుతుందంటున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఓడినా, గెలిచినా పార్టీని అంటిపెట్టుకుని వారు ఉంటారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వారు కీలక భూమిక పోషిస్తారు.

# కొంప ముంచుతున్న బాబు పదజాలం

నెల్లూరు, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి:తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తాను చేసిన తప్పులను తెలుసుకుంటున్నారా? అవును? తన వ్యాఖ్యలతో కొన్ని వర్గాలను దూరం చేసుకున్నానని ఆయనకు ఇప్పటికి తెలిసి వచ్చింది. మున్సిపల్ ఎన్నికల్లో బెదిరించి వైసీపీ ఓట్లు వేయించుకుందని బయటకు చెప్పినప్పటికీ లోన మాత్రం ఓట్ల శాతం తగ్గడంపై చంద్రబాబు పదే పదే విశ్లేషణలు చేసుకుంటున్నారు. జిల్లాల నుంచి ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటున్నారు. ఎందుకు ఓటు శాతం తగ్గిందన్న దానిపై చంద్రబాబు పదే పదే సీనియర్ నేతలతో చర్చిస్తున్నారు. అయితే ఓటు శాతం తగ్గడానికి ప్రధాన కారణం నేతలు సమన్వయంతో పనిచేయకపోవడం ఒక కారణం కాగా, మరొకటి జగన్ పై క్రిస్టియన్ ముద్ర వేయాలని ప్రయత్నించడం. చంద్రబాబు పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పదే పదే జగన్ పై క్రిస్టియన్ ముద్రవేసేందుకు ప్రయత్నించారు. అంతర్వేది, రామతీర్థం ఘటనల తర్వాత ప్రారంభించిన చంద్రబాబు మున్సిపల్ ఎన్నికల వరకూ దీనిని కొనసాగించారుజగన్ మాత్రం అనేక దేవాలయాలు, గోపూజల్లో పాల్గొని హిందూ మతానికి తాను వ్యతిరేకం కాదని చెప్పారు. కానీ చంద్రబాబుకు మాత్రం క్రైస్తవ ఓటర్లు దూరమయ్యారు. పదే పదే ముఖ్యమంత్రిని క్రిస్టియన్ గా పేర్కొనడం తో 90 శాతం మంది దూరమయినట్లు చంద్రబాబు కు అందిన ఫీడ్ బ్యాక్ ను బట్టి తెలుస్తోంది. ముఖ్యమంత్రికి మతాన్ని అంటగట్టడం వల్ల ఉద్యోగ, వ్యాపార వర్గాలు కూడా దూరమయ్యాయంటున్నారు. అందుకే రాజధాని అంశం కూడా ఏమాత్రం పనిచేయలేదని చెబుతున్నారు. జగన్ ఫ్యాక్షనిస్టుగా, ఉన్మాదిగా పేర్కొనడం వరకూ బాగానే ఉంది కాని, క్రిస్టియన్ అని అనడం కొన్ని వర్గాల వారి మనోభావాలను దెబ్బతీసిందని సీనియర్ నేతలు సయితం అంతర్గత సంభాషణల్లో అంగీకరిస్తున్నారు. బీజేపీ అన్నా దానికి ఒక అర్థముంది కాని, టీడీపీ అధినేత నోట నుంచి ఆ మాట రావడం సరికాదంటున్నారు. అందుకే తిరుపతి ఉప ఎన్నికల ప్రచారంలో ఆ పదం రాకుండా జాగ్రత్త పడాలని చంద్రబాబు నేతలందరికీ సూచించినట్లు తెలుస్తోంది.



# ఉధృతంగా కరోనా...!



దేశంలో కొవిడ్ సంక్రమణం రెండో దశకు చేరింది. మొదటిసారి కంటే వైరస్ ఉధృతంగా వ్యాప్తి చెందుతున్నది. ఒకసారి మనం కరోనా వ్యాప్తి గురించి సింహావలోకనం చేసుకుంటే, గతేడాది ఇదే సమయంలో ఉన్న పరిస్థితి కన్నా ఇప్పుడు ఎక్కువ ఉధృతి చూస్తున్నాం. రోజురోజుకీ కరోనా కేసులు పెరిగిపోతున్నాయి. మహారాష్ట్ర, పంజాబ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మొదలైన రాష్ట్రాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉన్నది. గతేడాదితో పోలిస్తే మరణాల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, త్వరలో ఇవి కూడా పెరిగే ఆస్కారం ఉంది. వైరస్ వ్యాప్తి ఇంతకు ముందు కంటే వేగవంతం కావడం, కొవిడ్ పరీక్ష చేసుకున్న వారిలో ఇదివరకు కంటే పాజిటివిటీ ఎక్కువ ఉండటం ఆందోళనకరం. అయితే ఉపశమనం కలిగించే విషయం ఏమంటే.. వ్యాధి లక్షణాల గుర్తింపు, పరీక్షల నిర్వహణ, చికిత్స తదితర అంశాల్లో మెరుగైన అవగాహనతో ఉన్నాం. అదే విధంగా ఈ వ్యాధికి విరుగుడుగా రెండు రకాల వ్యాక్సిన్‌లు అందుబాటులోకి రావడం ఊరటనిచ్చే అంశం. ముందుగా వ్యాధి లక్షణాల అంశం తీసుకుంటే.. సామాన్య ఆరోగ్య కార్యకర్త నుంచి, సమాజంలో చాలామందికి అవగాహన ఏర్పడింది. దానివల్ల కొవిడ్ పరీక్ష చేయించుకోవాలనే స్పృహ కలిగింది. మొదట్లో పదుల సంఖ్యలో పరీక్షలు చేసే స్థితి నుంచి, ఇప్పుడు రోజుకు లక్షకు పైగా పరీక్షలు చేయగలిగే స్థితికి చేరుకున్నాం. వ్యాధి లక్షణాలను అర్థం చేసుకొని అదనంగా కొవిడ్ నిర్ధారణ రక్త పరీక్షలు, ఎక్స్‌రే, సిటీ స్కాన్ మొదలైనవి చేయగలుగుతున్నాం. కొవిడ్ చికిత్సకు అవసరమైన అన్నిరకాల మందులు (అత్యవసరమైనవి, అరుదైనవి, ఖరీదైనవి కూడా) అందుబాటులోకి వచ్చాయి. కొవిడ్ కోసం ప్రత్యేకంగా పడకలు, ఐసీయూ పడకలు, వెంటిలేటర్‌లను పెద్ద సంఖ్యలో ఏర్పరుచుకొని బాధితులను కాపాడుకోగలుగుతున్నాం. ఈ సందర్భంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్న ప్రభుత్వానికి, తమ ప్రాణాలు పణంగా పెట్టి సేవలందించిన వైద్య సిబ్బందికి, ముందు వరస సైనికుల్లా తమ కర్తవ్యం నిర్వహించిన పోలీస్, మునిసిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బందికీ, తమ వంతు బాధ్యత నిర్వర్తించిన మీడియా మిత్రులకు, సహకరించిన ప్రతీ పౌరుడికి మనం ఎంతో రుణపడి ఉన్నాం. వీరందరి త్యాగాలు వృథా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది. రాష్ట్రంలో వ్యాక్సిన్ వేసుకున్నవారు ఇప్పటివరకు దాదాపు 20 లక్షల మంది ఉన్నారు. ఇందులో రెండున్నర లక్షల మంది ఆరోగ్య సిబ్బంది, లక్షా 50వేలకు పైగా ఫ్రంట్‌లైన్ వారియర్లు, 45 ఏండ్లు దాటిన 16 లక్షల మంది దాకా ఉన్నారు. ఇంత పెద్ద మొత్తంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ కొవిడ్ నివారణ చర్యల్లో ఒక భాగం మాత్రమే. మొదటి నుంచి పాటి స్తూ వస్తున్న మాస్క్ ధారణ, సామాజిక దూరం (2 గజాలు) పాటించడం, చేతులు తరచూ శానిటైజర్/సబ్బుతో శుభ్రపరుచుకోవడం వంటివి పాటించడం అవసరం, శ్రేయస్కరం. వ్యాధి తగ్గుముఖం పట్టడం, ప్రభుత్వం ఆంక్షలు ఎత్తివేయడం, టీకా అందుబాటులోకి రావడం మొదలైన కారణాల వల్ల మనం తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలను నిర్లక్ష్యం చేశామన్నది నిజం. మన చేతిలో ఉన్న ప్రభావవంతమైన ఆయుధం వ్యాక్సిన్. ఎంతో కష్టపడి, ఎంతో ఖర్చు చేసి ఉత్పత్తి చేసిన వ్యాక్సిన్‌ను కొనుగోలు చేసి.. ప్రభుత్వ దవాఖానల్లో ఉచితంగానూ, ప్రైవేట్‌లో నామ మాత్రపు రుసుముతో ప్రభుత్వం అందిస్తున్నది. ఇది ఎంతో అభినందనీయం. కానీ, వ్యాక్సిన్ విషయంలో లేనిపోని అపోహలు, అపనమ్మకాలతో వ్యాక్సిన్ వేయించుకోకుండా, అర్హులై కూడా కాలయాపన చేస్తున్న వారందరిదీ బాధ్యతారాహిత్యమే. దేశంలో 10 కోట్ల మందికి, రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా అందించిన ఈ టీకాలు సురక్షితం, ప్రమాదరహితం. జనాభాలో మూడో వంతు మందికి వ్యాక్సిన్ అందుబాటులో లేదు. ఎన్నో దేశాలు వ్యాక్సిన్ కోసం ఎదురుచూస్తున్నాయి, భారత్ సహాయాన్ని కోరుతున్నాయి. దీన్ని గుర్తెరిగి, అర్హులైన వాళ్లు వ్యాక్సిన్ తీసుకోవటం అవసరం. వ్యాక్సిన్ తీసుకున్నవారు, తీసుకోనివారు కూడా కొవిడ్ జాగ్రత్తలు విధిగా పాటించాలి. మన ముఖ్య పండగలైన ఉగాది, శ్రీరామనవమి సందర్భంగా, శుభ/అశుభ కార్యాల్లోనూ, కార్యాలయాల్లోనూ, వినోద కార్యకలాపాలు జరిగే ప్రదేశాల్లోనూ అధిక సంఖ్యలో గుమిగూడటం ప్రమాదకరం. వివిధ రకాలుగా కొవిడ్ వైరస్ మ్యుటేషన్ చెందడం, ఆయా స్ట్రెయిన్‌లపై, వ్యాక్సిన్ ప్రభావశీలత ఎంతో తెలియక పోవడం వల్ల, ఈ కట్టుబాట్లు పాటించడం మన అందరి బాధ్యత. ముఖ్యంగా యుక్త వయస్కులు ఈ జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల, వారి ఇంట్లో, సమాజంలో ఉన్న చిన్న పిల్లలూ, స్త్రీలు–ముఖ్యంగా గర్భిణీలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు (చక్కెర/బీపీ, ఊపిరితిత్తులు/గుండె/మూత్రపిండాలు, క్యాన్సర్ మొదలైనవి) గలవారికి ఈ కొవిడ్ ప్రమాదకరం, ప్రాణాంతకంగా మారవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఈ వ్యాధి మనందరం తీసుకుంటున్న ఈ చర్యలతో ఒక ప్రదేశానికో, దేశానికో, సమూహానికో పరిమితమయ్యే రోజు త్వరలోనే రావచ్చు. ప్రస్తుతం రెండు వ్యాక్సిన్‌లు మాత్రమే ఉన్న పరిస్థితి నుంచి పలురకాల వ్యాక్సిన్‌లు (ముక్కు ద్వారా, నోటి ద్వారా కూడా ఇవ్వగలిగేవి) అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి. అంతవరకు వ్యాధిపై పోరాటం చేస్తూ అలిసిపోతున్న ఆస్పత్రుల్లోని ఆరోగ్య, ఇతర సిబ్బందిపై, తద్వారా ప్రభుత్వంపై, అనవసర భారం పడకుండా చూసుకోడం మన కర్తవ్యం. అందరి భాగస్వామ్యంతోనే కరోనాపై విజయం సాధ్యమవుతుంది తప్ప, ఒంటరి పోరాటం వల్ల కాదు. అందుకే ప్రభుత్వ చర్యలకు తోడు, కొవిడ్ జాగ్రత్తలు పాటించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలి. పదుల సంఖ్యలో పరీక్షలు చేసే స్థితి నుంచి, ఇప్పుడు రోజుకు లక్ష పైగా పరీక్షలు చేయగలిగే స్థితికి చేరుకున్నాం. వ్యాధి లక్షణాలను అర్థం చేసుకొని అదనంగా కొవిడ్ నిర్ధారణ రక్త పరీక్షలు, ఎక్స్‌రే, సిటీ స్కాన్ మొదలైనవి చేయగలుగుతున్నాం. కొవిడ్ చికిత్సకు అవసరమైన అన్నిరకాల మందులు అందుబాటులోకి వచ్చాయి. కొవిడ్ కోసం ప్రత్యేకంగా పడకలు, ఐసీయూ పడకలు, వెంటిలేటర్‌లను పెద్ద సంఖ్యలో ఏర్పరుచుకొని బాధితులను కాపాడుకోగలుగుతున్నాం

# అక్కడ చాపకింద నీరులా సామాజిక వర్ణవివక్ష..




మొదటిసారి చూసినప్పుడు...పచ్చటి గోధుమ పొలాలతో ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ సమీపానున్న దాస్నా గ్రామం చాలా ప్రశాంతంగా వుందనిపిస్తుంది. అధికశాతం గ్రామస్తులు పేదవారు. చదువు లేనివారు. కనీసం బ్యాంకు ఖాతాలు కూడా లేనివారు. వున్న కొద్దిపాటి సొమ్మును మహా అయితే బంగారం రూపంలో తమ దగ్గరే అట్టిపెట్టుకుంటారు. ఒక గొలుసు, ఒకటో రెండో ఉంగరాలు... ప్రత్యేక సందర్భాలలో కట్టుకునే బట్టలు...అన్నిటినీ ఒక చిన్న బుట్టలోకి సర్ది కుటుంబ పెద్ద పడుకునే చెక్క మంచం కింద దాచిపెట్టుకుంటారు. అయితే తరచి చూస్తేగానీ అక్కడ చాప కింద నీరులా దాగివున్న మత ఉద్రిక్తత మనకు అర్ధంకాదు. ఇప్పుడు తమ దగ్గరున్న కొద్దిపాటి బంగారాన్ని ఇంట్లోనే గొయ్యి తీసి భద్రపరుచుకుంటున్నారు. చాలా మంది ఆధార్ కార్డులు, ఓటర్ గుర్తింపు కార్డులను సైతం ఈ పద్ధతిలోనే దాచుకున్నారు. ఎక్కువ మంది దగ్గర తమ భూములకు సంబంధించిన పత్రాలు లేవు. వున్నవారు దూరానున్న తమ బంధువుల ఇళ్లల్లో భద్రపరుచుకున్నారు.

"దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి...ఇప్పుడు గుడిలో ఈ ఘటన జరిగే వరకూ... గ్రామంలో రెండు మతాల వాళ్ల మధ్య గొడవలు లేవు. మేం ప్రశాంతంగా బతికాం. అలాంటిది ఇప్పుడు ఏ క్షణం ఏం జరుగుతుందోనని అందరం భయపడుతున్నాం." అంటున్నాడు గ్రామస్తుడు జాన్ మహ్మద్.

ఇంతకీ ఆలయంలో ఏం జరిగింది? మార్చి 12వ తేదీన పద్నాలుగేళ్ల ముస్లిం పిల్లవాడు ఆసిమ్ (అసలు పేరు కాదు) నీళ్లు తాగడానికి దాస్నా దేవి ఆలయంలోకి వెళ్లాడు. ముస్లింలు ఆలయం లోకి రాకుండా ఆలయ ప్రథమ పూజారి యతి నర్సింఘానంద్ సరస్వతి గుడి బయట ఒక బోర్డు పెట్టించాడు. 'ఈ ఆలయం హిందువులకు పవిత్రమైనది. ముస్లిం లకు ప్రవేశం లేదు.' అని వుంటుందా బోర్డు మీదొత్త కాగితాలు ఏరుకునే ఆసిమ్ మంచినీళ్లు తాగేందుకు గుడి లోపలికెళ్లాడు. చదువురాని ఆసిమ్‌కు బోర్డు మీద ఏం రాసివుందో తెలీలేదు. తీరా బయటికొచ్చేటప్పుడు ఆలయ ఉద్యోగి ఒకరు పిల్లవాణ్ణి ఆపి పేరడిగాడు. పేరు తెలిశాక చెంప చెళ్లుమనిపించి వెళ్లిపొమ్మన్నాడు. అయితే ఆలయం లోపల వున్న శ్రింగి యాదవ్ మాత్రం ఆసిమ్‌ను తీవ్రంగా కొట్టాడు. హిందూత్వ సంస్థ ఒకటి ఈ దాడికి సంబంధించిన వీడియోని సోషల్ మీడియాలో పెట్టడంతో బాగా ప్రచారమైంది. అనేకమంది ఈ దాడిని ఖండించారు. సానుభూతి ప్రకటించారు. పిల్లవాడి చదువు కోసం రూ.10 లక్షలు సమీకరించారు. బాలల హక్కుల కోసం కృషి చేసే 'సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్' అనే స్వచ్ఛంద సంస్థ ఈ విషయమై జాతీయ కమిషన్‌ను కలిసింది. 'నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీస్'ను కలిసి పిల్లవాడి మీద జరిగిన దాడి విషయమై ఫిర్యాదు చేసింది. ఆలయ ప్రధాన అర్చకుడు నర్సింఘానంద్ సరస్వతి కూడా మొదట ఈ దాడిని సమర్థించాడు. దాడికి పాల్పడిన శ్రింగి యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేసినప్పటికీ తర్వాత బెయిల్ మీద విడుదలయ్యాడు. ఘటనకు సంబంధించిన వీడియో రికార్డయిందని తెలిసిన వెంటనే శ్రింగి యాదవ్ మాట మార్చేశాడు. ఆసిమ్ దొంగతనం చేయడానికి లోపలికి వచ్చాడని మొదట చెప్పిన వాడల్లా తర్వాత కథనం మార్చేశాడు. గుడి లోపల విగ్రహం మీద ఆసిమ్ మూత్ర విసర్జన చేశాడని చెప్పాడు.

హిందూత్వ క్రూరత్వం

నర్సింఘానంద్ సరస్వతి వివాదాలకు పెట్టింది పేరు. ఆసిమ్ మీద దాడి జరిగిన కొద్దిరోజుల అనంతరం మాజీ అధ్యక్షుడు ఎ.పి.జె అబ్దుల్ కలామ్ 'ఒక జిహాదీ' అని, పాకిస్తాన్‌కు అణుబాంబు తయారీ విధానాన్ని సరఫరా చేశారని అవాకులు చవాకులు పేలాడు. ఉన్నత స్థాయిలో వున్న ముస్లింలు ఎవరూ భారత దేశానికి అనుకూలంగా వుండరన్నాడు. గత సంవత్సరం ఢిల్లీలో అల్లర్లు జరగక ముందు 'ఇస్లాంను ఖతం చేయకపోతే మనం బతికేదెట్లా?' అంటూ రెచ్చిపోయాడు. 'హిందూ స్వాభిమాన్ సంఘటన్' అనే హిందూత్వ సంస్థను కూడా నడుపు తున్నాడాయన. హిందూ యువతకు ఆయుధాలు సరఫరా చేసే 'ధరమ్ సేన' ఒకటి ఈ సంస్థ కింద వుంది. మాజీ సైనికోద్యోగిగా చెప్పే పరమీందర్ ఆర్య నేతృత్వంలో సేన ఏర్పడింది. "ప్రస్తుతం సైనిక శిక్షణ నడవడం లేదు. మా వాళ్లంతా ఆలయం లోపల వున్నారు. కొట్టారని చెప్తున్న ముస్లిం పిల్లవాడికి ఏవో కొద్దిగా దెబ్బలు తగిలాయంతే. మీడియానే కొండంతలు చేస్తోంది" అంటాడు పరమీందర్. దాస్నా ఘటన తర్వాత ఆ ప్రాంతంలో సామాజిక వర్ణ వివక్ష కూడా కనిపిస్తోంది. కూరగాయలు, తినుబండారాలు అమ్మేవారిలో ఎక్కువమంది తమ మతం తెలిసేలా...బళ్ల మీద కాషాయ జెండాను పెట్టుకోసాగరు. ముస్లింల బళ్ల మీద ఆ జెండా వుండదు. దాంతో వారు హిందువులు కారన్న విషయం అర్ధమౌతుంది. ''ముస్లింలు సహకరించాలని వేం కోరుకోవడంలేదు. వారితో మత సామరస్యం అనేది వుండదు. హిందువుల నమ్మకాన్ని ముస్లింలు ఎన్నడూ గౌరవించరు. స్థానిక ముస్లింలతో సమావేశం వేసే ప్రయత్నం మేమెన్నడూ చేయలేదు. మేం ఎందుకు చేయాలి? మేం బలవంతులం. మా ప్రైవేటు హిందూ సేనను పెంచాలనుకుంటున్నాం. హిందువులు మరింత శక్తిమంతులు కావాలి. మేం బలంగా వుంటేనే నరేంద్ర మోడీ సైతం మాకు మద్దతు ఇస్తారు' అంటాడు పింకీ చౌదరి. ఆ ప్రాంతంలో 'హిందూ రక్షా బల్' అనే సంస్థను నడుపుతున్నాడీయన. 'హిందూ స్వాభిమాన్ సేన'ను 2016లో స్థాపించారు. 'ముస్లిం ప్రమాదాన్ని' తిప్పికొట్టేందుకు దీన్ని స్థాపించారని అప్పట్లో చెప్పారు. తమ విశ్వాసాన్ని కాపాడుకునేందుకు గాను చావడానికైనా సిద్ధపడే 15,000 మంది సైన్యాన్ని తయారుచేశారట. దాస్నా, ముజఫర్ నగర్, మీరట్‌లో 50 శిక్షణా కేంద్రాలను నడిపారు. అక్కడే ఆడ, మగపిల్లలకు ఆయుధాలు పట్టడమెలాగో నేర్పారు. కత్తినెలా పట్టాలి? లాఠీనెలా తిప్పాలి? తుపాకులనెలా పేల్చాలి? వంటి వాటన్నిట్లోనూ శిక్షణ ఇచ్చారు. 'ముస్లింకు సమాధానం హిందూ దేశమే. మేం సగటున నెలకు రెండు పంచాయతీలలో పర్యటిస్తున్నాం. మా హిందూ సింహాలను ధైర్యంగా వుండాలని, అన్నివేళలా ఆయుధాలతో సిద్ధంగా వుండాలని చెప్పాను' అని అప్పట్లోనే నర్సింఘానంద్ సరస్వతి మీడియాతో చెప్పాడు. అయితే స్థానిక హిందువులు ఆయన మాట మేరకు ఇళ్లల్లో ఆయుధాలను పెట్టుకున్నారా లేదా అనేది మాత్రం ఎవరూ పరిశీలించలేదు. ఒకటి మాత్రం స్పష్టం. ఘజియాబాద్ లోని దాస్నా–మసోరీ ప్రాంతం అంతా ఎప్పుడేం జరుగుతుందో తెలీక భయం గుప్పెట్లో వుంది. 'ఆసిమ్ మీద దాడి జరిగిన దగ్గర నుంచి గుడిలో చాలా మంది మగవాళ్లు కత్తులు, చాకులు కలియతిప్పుతూ...ముస్లిం వ్యతిరేక నినాదాలు ఇవ్వసాగారు. దాంతో గుడి చుట్టుపక్కల ప్రాంతాలకు వెళ్లొద్దని పిల్లలకు చెప్పాం. మా ఆడవాళ్ల గురించి కూడా కంగారుపడుతున్నాం. ఎక్కువ కుటుంబాలలో మగవాళ్లు ఘజియాబాద్‌కో ఢిల్లీకో పనికి వెళ్తారు. సాయంత్రం ఎప్పుడో ఇళ్లకు ఆలస్యంగా తిరిగి వస్తుంటారు. అటువంటి వారు ఇప్పుడు ఏ కొంచెం వీలైనా ఇంటికి తొందరగా వస్తున్నారు. అలా కుదరనప్పుడు...ఆగంతకుల నుంచి తప్పించుకోవడానికి ఆడవాళ్లు తలుపులు వేసుకుని ఇళ్లల్లోనే వుంటున్నారు'' అని అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితిని కళ్లకు కట్టాడు జాన్ మహ్మద్. ఇదివరలో జాన్ మహ్మద్ ఆరుబయట నిద్రపోయేవాడు. ఇప్పుడు ఇంట్లో ఆడవాళ్లకు రక్షణగా వరండాలో పడుకోసాగాడు. పోలీసులను కూడా కలిశాడు. "అయినా గుడి దగ్గర ఏం జరుగుతున్నదో పోలీసులకు తెలీదా ఏంటి? ఇదంతా చాలా బాధగా వుంది. ఇదివరలో మా పెద్దవాళ్లు గుడి కట్టడంలో సాయం చేశారు. అటువంటిది ఇవాళ వాళ్లు మతం ఆధారంగా నీళ్లను కూడా విడగొట్టారు. దేశ విభజన సమయంలో హిందూ నీళ్లు, ముస్లిం నీళ్లు అని చెప్పుకోవడం గురించి విన్నాం. అదే బాధ ఇప్పుడు మమ్మల్ని వెంటాడుతోంది...' అంటున్నాడు జాన్ మహ్మద్ విచారంగా. ఒక్క దాస్నా లోనే కాదు. ఘజియాబాద్‌లో సైతం హిందూయేతరులను ఆలయాల్లోకి రానీకుండా అనేక గుళ్ల బయట హోర్డింగులు వెలిశాయి. ఇనుప కచ్చడాలు మొలిశాయి. అవి ఆఖరికి పత్రికలవారిని, ప్రభుత్వ అధికారులను కూడా గుళ్లలోకి వెళ్లనీకుండా ఆపేస్తున్నాయి.

# పాలక వర్గాలు.. పేదల పట్ల శ్రద్ధ..

నిజానికి ఇటువంటి ప్రమాదమేదో జరుగుతుందన్న భయం గనుక ప్రభుత్వానికి ఉంటే...చచ్చినట్టు ఈ ప్రజల సమస్యల పట్ల ఒళ్ళు దగ్గర పెట్టుకుని వ్యవహరించి వుండేది. కాని మోడీ ప్రభుత్వం విషయం వేరు. ఈ ప్రజలను మతపరంగా చీల్చగలనన్న ధైర్యం దానికి ఉంది. అలా చీల్చి మెజారిటీ మతస్తులను తన వెనుక సమీకరించుకోగలనన్న నమ్మకం ఈ ప్రభుత్వానికి ఎంత మోతాదులో ఉందంటే...ఇక అది శ్రామిక ప్రజల ఇక్కట్లను ఏమాత్రమూ పట్టించుకోవడం మానేసింది. అమెరికా అధ్యక్ష పదవికి డెమోక్రటిక్ పార్టీ తరఫున ఎవరు పోటీ చేయాలన్నది ముందస్తుగా ఆ పార్టీలో ఎన్నిక జరుగుతుంది. ఆ ఎన్నికలో పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీ పడిన ఎలిజబెత్ వారెన్ తన ప్రచారంలో సంపదపన్ను విధించాలన్న ప్రతిపాదనను చేశారు. ఎంత ఎక్కువ సంపద ఉంటే అంత ఎక్కువగా ఆ పన్ను ఉండాలని ఆమె ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను బలపరుస్తూ 18 మంది అమెరికన్ శత కోటీశ్వరులు ముందుకొచ్చారు. మన దేశంలో మనకు గుర్తున్నంత వరకూ ఇటువంటి తరహా స్పందన ఎప్పుడూ మన పెట్టుబడిదారుల నుండి రాలేదు. అయితే దీనర్థం అమెరికన్ పెట్టుబడిదారులు గాని, పశ్చిమ దేశాల పెట్టుబడిదారులు గాని మన వాళ్ళకంటే ఎక్కువ జాలి, కలిగివున్నారని గాని, తాము ఎవరినైతే దోచుకుంటున్నారో వారియెడల ఎక్కువ దాతృత్వాన్ని ప్రదర్శిస్తున్నారని మాత్రం కాదు. వారి దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థకు ఎటువంటి అవాంతరాలూ కలగకుండా సాఫీగా సాగిపోవాలంటే పేదల పట్ల కొంత శ్రద్ధ కనపరచవలసిన అవసరం ఉందని మాత్రం వారు నమ్ముతున్నారు. కరోనా సంక్షోభం సమయంలో ప్రకటించిన ఉద్దీపన ప్యాకేజీల విషయంలో కూడా ఆ దేశాల పాలక వర్గాలకు, ఇక్కడ మన పాలక వర్గాలకు మధ్య ఇటువంటి తేడాయే ఉంది. కరోనా వలన, దానితోబాటు అమలు జరిగిన లాక్‌డౌన్ వలన అటు పశ్చిమ దేశాలలో గాని, ఇక్కడ ఇండియాలో గాని జిడిపి ఒక్కసారి పడిపోయింది. దానివలన పన్నుల ద్వారా సమకూరే ఆదాయాలూ పడిపోయాయి. కరోనా ఉపద్రవం నుండి ప్రజలను ఆదుకోవడం సంగతి పక్కన పెట్టి కేవలం ప్రభుత్వం నిర్వహణ కొనసాగించాలన్నా దానివలన ద్రవ్యలోటు పెరుగుతుంది. లాక్‌డౌన్ ప్రభావం ఎంత ఎక్కువ ఉంటే ద్రవ్యలోటు పెరుగుదల అంత ఎక్కువ అవుతుంది. ఉద్దీపన ప్యాకేజీ సాపేక్షంగా ఎవరిది ఎక్కువగా ఉందో తేల్చడానికి ఎవరి ద్రవ్యలోటు ఎక్కువగా ఉందో పోల్చి నిర్ధారిస్తామంటే అది మాత్రమే చాలదు. ఆయా ప్యాకేజీలలో పేదలకు ఎంత మేరకు దక్కింది అన్నది కూడా పరిశీలించాలి. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ 2019, 2020 సంవత్సరాలను పోల్చి ప్రాథమిక ద్రవ్యలోటు (జిడిపితో పోల్చినపుడు) ఈ రెండు సంవత్సరాల మధ్య 6.7 శాతం యూరోపియన్ యూనియన్ లో పెరిగిందని నిర్ధారించింది. అదే అమెరికా లో 9.8 శాతం పెరిగింది. పేదలకు ప్రత్యక్ష సహాయం అందించినందున యూరోపియన్ యూనియన్ లో ప్రాథమిక ద్రవ్యలోటు 4.2 శాతం పెరిగితే, అమెరికాలో 7.8 శాతం పెరిగింది (ఐఎంఎఫ్ లెక్కల ప్రకారం అందించిన కారణంగా ప్రాథమిక ద్రవ్యలోటు 16.7 శాతం పెరిగింది). ఈ గణాంకాలలో దేనిని ప్రామాణికంగా తీసుకున్నా సరే, మన దేశ గణాంకాలతో పోల్చినప్పుడు అవి అన్నీ ఎక్కువగానే వున్నాయి. మన దేశంలో పేదలకు ప్రత్యేకించి అందించిన సహాయం రూ.1.65 లక్షల కోట్ల నుంచి రూ.1.90 లక్షల కోట్ల మధ్య ఉంది. ఇది మన జిడిపిలో ఒక శాతం కన్నా తక్కువే. అందుచేత పశ్చిమ దేశాలు తమ ప్రజలకు అందించిన సహాయానికి, మన దేశంలో ప్రజలకు అందిన సహాయానికి నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది.

ఈ సహాయం అందించిన విధానంలో కూడా తేడా ఉంది. అమెరికాలో సహాయాన్ని ప్రతీ ఇంటికీ అందించారు. ఇక్కడ కూడా అదే విధంగా చేయమని అనేకమంది ఆర్థికవేత్తలు, పౌర సంఘాలు, రాజకీయ పార్టీలు మొత్తుకున్నాయి. ఉదాహరణకు: బైడెన్ ప్రకటించిన ప్యాకేజీ ప్రకారం సంవత్సరానికి 75,000 డాలర్లకన్నా తక్కువ ఆదాయం వచ్చే ప్రతీ వ్యక్తికీ 1400 డాలర్ల సహాయం అందింది. ప్రతీ నిరుద్యోగికీ నెలకు 300 డాలర్లు గడిచిన సెప్టెంబరు వరకూ అందించారు. ఈ తరహా సహాయం కేవలం బైడెన్ మాత్రమే కాదు, ట్రంప్ కూడా అందించాడు. అందుకు పూర్తి భిన్నంగా మన దేశంలో మాత్రం అటువంటి సార్వత్రిక స్వభావం ఉన్న సహాయం ఏదీ ప్రజలకు అందలేదు. శ్రామిక ప్రజలకు ఏ మేరకైనా ఆర్థిక తోడ్పాటు అందిందీ అంటే అది కేవలం ఉపాధి హామీ పథకం ద్వారానే. 2019–20 లో 7 కోట్ల 88 లక్షల మంది లబ్ధి పొందితే 2020–21లో 11 కోట్ల 17 లక్షల మంది లబ్ధి పొందారు. ఇది 41.75 శాతం పెరుగుదల. ప్రధానంగా పట్టణాలలో పనులు కోల్పోయి స్వగ్రామాలకు తిరిగి వచ్చిన వలస కూలీలతో గ్రామీణ నిరుద్యోగ సైన్యం అమాంతం పెరిగింది. వారంతా ఉపాధి హామీ పథకం ద్వారా పనులు పొందారు. అంటే లాక్‌డౌన వలన పనులు పోగొట్టుకున్న వలస కూలీలకు ప్రభుత్వం ప్రత్యేకంగా సహాయం చేసిందేమీ లేదు. ఆ వలస కూలీలు తమ ప్రాణాలను నిలుపుకోడానికి కండలు కరిగించే శారీరక శ్రమ చేసేందుకు సిద్ధమైనందు వలన వారికి ఆ ఉపాధి హామీ కూలీ డబ్బులు దక్కాయి. లాక్‌డౌన్ కాలంలో అద్దెలు చెల్లించలేని వారినెవరినీ బలవంతంగా ఖాళీ చేయించరాదన్న ఆదేశాలను ట్రంప్ ప్రభుత్వం ఇచ్చింది. కనీసం ఆ పాటి సహాయం కూడా మోడీ ప్రభుత్వం ఇక్కడ చేయలేదు. సహాయ ప్యాకేజీ సైజు గనుక పెద్దదైతే దానివలన ద్రవ్యలోటు బాగా పెరిగి అది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అభ్యంతరాలకు, ఐఎంఎఫ్ వంటి సంస్థల నుంచి వ్యతిరేకతకు దారితీస్తుందన్న వాదన ఉంది. ఈ తరహా వాదన మరే ఇతర మూడవ ప్రపంచ దేశానికైనా వర్తిస్తుందేమో గాని మన దేశానికి మాత్రం అస్సలు వర్తించదు. ఎందుకంటే మన ప్రభుత్వం అటువంటి ప్రయత్నమేం ఏమాత్రమూ చేయలేదు. ఐఎంఎఫ్ నుంచి ఎటువంటి అభ్యంతరమూ వ్యక్తం కానేలేదు. విదేశీ పెట్టుబడులు మన దేశం నుండి బైటకు తరలిపోయే ప్రమాదమేదీ ఎదురవలేదు. ఇంత పిసినిగొట్టుగా మన ప్రభుత్వం వ్యవహరించడానికి కారణం దానికి శ్రామిక ప్రజల పట్ల ఏమాత్రమూ శ్రద్ధ లేకపోవడమే. పశ్చిమ దేశాల పాలక వర్గాలకు, మన పాలకవర్గానికి నడుమ ఉన్న తేడా ఇదే. ఇటువంటి పరిస్థితి ఏర్పడడానికి ముఖ్యంగా మూడు కారణాలను పేర్కొనవచ్చు. మొదటిది– మన శ్రామిక ప్రజలలో అత్యధిక శాతం అసంఘటిత కార్మికులు. అందువలన మన కార్మిక వర్గానికి బేరసారాలాడే శక్తి బాగా తక్కువగా ఉంది. దీనికి తోడు నిరుద్యోగ సమస్య చాలా ఎక్కువగా ఉంది. కొంతమందికి పూర్తికాలం పని దొరకడం, మరికొంతమందికి ఏ పనీ దొరకకపోవడం అన్న పరిస్థితి ఇక్కడ లేదు. దాదాపు అందరికీ కొద్ది కాలం పాటు మాత్రమే పని దొరుకుతోంది. ఈ పరిస్థితుల్లో ఈ కార్మిక వర్గాన్ని సంఘటితపరచడం మరింత కష్టం. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉండడం వలన ఒక విధంగా కష్టం అయితే, ఆ నిరుద్యోగ సమస్య దాదాపు శ్రామికులందరికీ ఎంతో కొంత కాలం ఉండేలా పంచడం రెండో కారణం. ఈ కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం పార్లమెంటులో హడావుడిగా ఆమోదింపజేసుకున్న కార్మిక చట్టాలు కార్మికుల పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తాయి. ఈ కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు అందరి సంఘటిత శక్తీ బలహీనంగా ఉండివుండవచ్చు. కాని వారంతా ఒక్క మాట మీద నిలబడి ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నికలలో ఓటు చేయడం ద్వారా పాలకులపై రాజకీయ ఒత్తిడి తీసుకురావచ్చును కదా అని ఎవరైనా అనవచ్చు. నిజానికి ఇటువంటి ప్రమాదమేదో జరుగుతుందన్న భయం గనుక ప్రభుత్వానికి ఉంటే...చచ్చినట్టు ఈ ప్రజల సమస్యల పట్ల ఒళ్ళు దగ్గర పెట్టుకుని వ్యవహరించి వుండేది. కాని మోడీ ప్రభుత్వం విషయం వేరు. ఈ ప్రజలను మతపరంగా చీల్చగలనన్న ధైర్యం దానికి ఉంది. అలా చీల్చి మెజారిటీ మతస్తులను తన వెనుక సమీకరించుకోగలనన్న నమ్మకం ఈ ప్రభుత్వానికి ఎంత మోతాదులో ఉందంటే...ఇక అది శ్రామిక ప్రజల ఇక్కట్లను ఏమాత్రమూ పట్టించుకోవడం మానేసింది. అర్ధాంతరంగా కర్కశంగా లాక్‌డౌన్‌ను ప్రకటించినా, కేవలం నాలుగే నాలుగు గంటల వ్యవధిని మాత్రమే ఇచ్చినా, లక్షలాది మంది వలస కూలీలను నిర్దాక్షిణ్యంగా నడిరోడ్లపాలు చేసినా, వారంతా వేరే దారిలేక కాళ్ళీడ్చుకుంటూ తమ స్వగ్రామాలకు ప్రయాణం కట్టినా, అప్పుడు కూడా వారికి ఎటువంటి తోడ్పాటూ ఇవ్వకపోయినా, అలా పనులు పోగొట్టుకున్నవారు ఎటువంటి ప్రభుత్వ సహాయమూ అందక, మార్గాంతరం లేక ఉపాధి హామీ పనులు చేయడానికి సిద్ధపడి కండలు కరిగించినా, ఎన్నికల సమయం సమీపిస్తే మాత్రం పాలక పార్టీ మతపరమైన చీలికలను తెచ్చి వారిలో మెజారిటీ ఓట్లను కొల్లగొట్టడం సాధ్యమేనన్నది పాలక పార్టీకున్న బలమైన విశ్వాసం. ఈ ఆలోచనతోటే అది శ్రామిక ప్రజల భౌతిక అవసరాలను తీర్చాలన్న కనీసమైన అవగాహనను కూడా ప్రదర్శించడంలేదు. ఇక మూడవ కారణం– కుల వ్యవస్థ కారణంగా మన భారతీయ సమాజంలో పేదల పట్ల, శ్రామిక ప్రజల పట్ల చాలా కాలంగా అశ్రద్ధ ఉండడం. శ్రామిక ప్రజలలో అత్యధిక శాతం తక్కువ కులాలకు చెందిన వారు. కుల వ్యవస్థ తక్కువ కులాలను చిన్న చూపు చూస్తుంది. అందుచేత శ్రామిక ప్రజల సమస్యలను ఈ సమాజం పట్టించుకోదు. జాతీయోద్యమ కాలంలో ఈ వైఖరిని కొంతవరకూ అధిగమించగలిగాం. సోషలిస్టు వ్యవస్థ ఉవ్వెత్తున పురోగమిస్తున్న చారిత్రిక నేపథ్యంలో జాతీయోద్యమం సాగడం ఇందుకు తోడైంది. స్వతంత్ర భారతదేశంలో పౌరులందరూ కుల, మత, లింగ, వర్గ భేదం లేకుండా సమాన హక్కులను కలిగివుంటారన్న భావన ఆ ఉద్యమంలో నుంచి ముందుకొచ్చింది. అయితే ఇప్పుడు చరిత్ర లో తిరోగమన శక్తులదే పైచేయిగా ఉన్న దశలో ఉన్నాం. అందుచేత పాత తిరోగమన, వివక్షాపూరిత భావజాలమంతా మళ్ళీ రెట్టింపు వేగంతో పైకి తన్నుకొచ్చింది. ఒకప్పుడు ప్రముఖ పారిశ్రామికవేత్త జి.డి బిర్లా తన తోటి పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి రాసిన లేఖలో వారంతా తమ సంపదను బాహాటంగా ఆడంబరంగా ప్రదర్శించవద్దని సలహా ఇచ్చాడు. ఆ విధంగా గనుక సంపదను ప్రదర్శిస్తే ప్రజాభిప్రాయం ప్రతికూలంగా మారవచ్చునని హెచ్చరించాడు. ఇప్పుడు చరిత్ర తిరగబడింది. ఈ దేశంలోని అత్యంత సంపన్నుడైన పారిశ్రామికవేత్త ముంబాయి మహానగరం నడిబొడ్డులో బ్రహ్మాండమైన బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించి తన సంపదను బాహాటంగా ప్రదర్శిస్తున్నాడు. అలా చేసినందుకు అతడిని తప్పుబట్టడం పోయి, స్వయానా మన ప్రధానమంత్రే అతడిని చాలా విలువైన "సంపద సృష్టికర్త" గా అభివర్ణిస్తున్నాడు !




## 'ఆటోడ్రైవర్'కు స్టార్ హీరోయిన్ కారు గిఫ్ట్..!




ఇండస్ట్రీలో అప్పుడప్పుడు సెలబ్రిటీలు కూడా తమలోని సేవాగుణాన్ని బయట పెడుతుంటారు. అది పేదవాళ్లకు కావచ్చు లేదా ఏదైనా ఆశ్రమానికి విరాళం అందించవచ్చు. ఇవేవి కాదనుకుంటే ఏదైనా విపత్తు సంభవించినప్పుడు ప్రభుత్వానికి విరాళం రూపంలో సహాయం చేస్తారు. ఇలాగే విద్య విషయంలో ఫ్రీ ఎడ్యుకేషన్ లాంటివి కూడా చేస్తుంటారు సినీసెలబ్రిటీలు. కానీ స్టార్ హీరోయిన్ సమంత మాత్రం తాజాగా ఓ నిరుపేద లేడీ ఆటోడ్రైవర్ కు భారీ బహుమతి అందించింది. అదికూడా ఎవరు ఊహించనిది.. అందరికి ఆశ్చర్యం కలిగించేది కావడం విశేషం. అవును నిజంగానే సమంత తనది పెద్ద మనసు అని మరోసారి నిరూపించుకుంది. సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని డోవుర్ చందర్ నాయక్ తండాకు చెందిన ఆటోడ్రైవర్ కవితకు సమంత పన్నెండున్నర లక్షలు ఖరీదు చేసే స్విఫ్ట్ డిసైర్ కారును బహుమతిగా అందించింది. ఆరు నెలలుగా ఆటోడ్రైవర్ కవిత లైఫ్ స్టోరీ తెలుసుకొని.. ఆమె కష్టానికి మెచ్చి సమంత ఈ కారును బహుమతిగా ఇచ్చినట్లు తెలుస్తుంది. నిజానికి భర్త వేధింపులతో.. తల్లిదండ్రులు లేక కవిత బడుగు జీవనం గురించి ఆల్రెడీ యూట్యూబ్ లో కూడా వీడియోస్ చేశారట. ఆ వీడియో చూసాకే సమంత తనకు ఇంతటి మరిచిపోలేని సహాయం చేసిందని కవిత చెప్పుకొచ్చింది. ప్రస్తుతం డ్రైవర్ కవిత సంతోషానికి అవధు లు లేవనే చెప్పాలి. ఇంతకాలం పొలం పనులు చేస్తూ ఏడుగురు చెల్లె ళ్లను పోషించిన కవిత.. ఆటో డ్రైవింగ్ నేర్చుకొని హైదరాబాద్ బాచుపల్లి ఏరియాలో ఆటో నడు పుతూ జీవనం సాగించడం చూసి సమంత మనసు కరిగిపోయిందని సన్నిహితులు చెబుతున్నారు. ఇటీవ లే బంజారాహిల్స్ మారుతీ షోరూమ్ నుండి కవిత కారును అందుకుంది. ఇక ఈ విషయం తెలిసిన ఇండస్ట్రీ ప్రముఖులు నేటిజన్లు సమంత సేవాదృక్పథాన్ని కొనియాడుతున్నారు.

## కండలు చూపించి ఫిట్నెస్ ట్రైనర్ కి ప్రచారమా?



కెరీర్ ప్రారంభించిన తక్కువ సమయంలోనే పరిణతి చెందిన నటుడిగా తనని తాను ఆవిష్కరించుకున్నారు యువహీరో కార్తికేయ. ఆర్.ఎక్స్ 100తో బ్లాక్ బస్టర్ అందుకున్నాక అతడు వరుసగా అరడజను చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే. సక్సెస్ ముఖం చాటేసినా కానీ నటుడిగా నిరూపించుకోవడంతో కార్తికేయకు ఆఫర్ల పరంగా కొదవేమీ లేదు. ఇటీవలే జీఏ2 సంస్థ నిర్మించిన చావు కబురు చల్లగాలోనూ అతడు కథానాయకుడు. కానీ ఈ సినిమా ఫ్లాపవ్వడం తీవ్రంగా నిరాశపరిచింది. కార్తికేయ తదుపరి అజయ్ భూపతి దర్శకత్వంలో వేరొక చిత్రంలో నటించేందుకు సన్నాహకాల్లో ఉన్నాడన్న ప్రచారం ఉంది. శ్రీ సారిపల్లి దర్శకత్వంలో ఓ సినిమాకి సంతకం చేశారు. అలాగే అజిత్ హీరోగా హెచ్.వినోద్ దర్శకత్వంలో బోనీకపూర్ నిర్మిస్తున్న భారీ మల్టీస్టారర్ లోనూ కార్తికేయ ఒక కీలక పాత్రను పోషిస్తున్నారు. బహుభాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. మరోవైపు కార్తికేయ టాలీవుడ్ ఫిట్నెస్ ఫ్రీక్ గా జిమ్సన్ లుక్ తో సర్ ప్రైజ్ చేస్తున్నారు. అతడు కండలు పెంచి 6 ప్యాక్ రూపంతో నరాలు పొంగిస్తున్న ఫోటోలు అంతర్జాలంలో వేడి పెంచుతున్నాయి. యువహీరో మేకోవర్ అభిమానుల్ని ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా ఇన్ స్టాలో పర్ఫెక్ట్ ఫిట్ బాడీని ప్రదర్శిస్తూ అతడు తన వ్యక్తిగత జిమ్ కోచ్ కి ప్రచారం చేయడం హాట్ టాపిక్ గా మారింది. మీరు ఎంత సమర్థులో చూపించే ఇలాంటి ఫిట్ బాడీని తయారు చేయగల బ్యూటిఫుల్ మెచీన్ (కోచ్) అతడి నాలెజ్ వల్లనే ఇది సాధ్యమైంది! తన పేరు కుల్ దీప్ సేథిఅంటూ పరిచయం చేశారు కార్తికేయ. రాజా ప్రణవ్ ఈ ఫోటోషూట్ నిర్వహించారు.

## టాలీవుడ్ క్రేజీ కాంబోలో నాలుగో సినిమా.. ఇప్పట్లో సాధ్యమేనా..?




టాలీవుడ్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మధ్య ఉండే సాన్నిహిత్యం గురించి.. వీరి కాంబినేషన్ కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటి వరకు ఈ ఇద్దరి కలయికలో 'జల్సా' 'అత్తారింటికి దారేది' 'అజ్ఞాతవాసి' వంటి మూడు సినిమాలు వచ్చాయి. వాటిలో రెండు సినిమాలు భారీ విజయాలను అందుకోగా.. ఒకటి డిజాస్టర్ గా మిగిలిపోయింది. ఇక పవన్ హీరోగా నటించిన 'తీన్ మార్' సినిమాకి మాటలు రాసిన త్రివిక్రమ్.. ప్రస్తుతం 'అయ్యప్పనుమ్ కోశీయుమ్' తెలుగు రీమేక్ కు స్క్రీన్ ప్లే – డైలాగ్స్ అందిస్తున్నాడు. ఈ క్రమంలో పవన్ – త్రివిక్రమ్ కాంబోలో నాలుగో సినిమా రావడానికి అవకాశాలు ఉన్నాయని టాక్ నడుస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో త్రివిక్రమ్ చేయాల్సిన సినిమా క్యాన్సిల్ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొరటాల శివతో తారక్ నెక్స్ట్ సినిమా అనౌన్స్ చేశాడు. దీంతో సూపర్ స్టార్ మహేష్ బాబు తో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఓ ప్రాజెక్ట్ సెట్ చేసుకుంటున్నాడని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాని మే 31న హీరో కృష్ణ పుట్టినరోజు సందర్భంగా అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. ఇదే కనుక నిజమైతే మహేష్ – త్రివిక్రమ్ కాంబోలో వచ్చే హ్యాట్రిక్ మూవీ 2022 సమ్మర్ లో విడుదల అవుతుంది. దీని తర్వాత త్రివిక్రమ్ పవన్ కళ్యాణ్ తో మళ్ళీ జోడీ కట్టబోతున్నాడట. ఇప్పటికే పవన్ కోసం త్రివిక్రమ్ ఓ కథను సిద్ధం చేయడం.. దానికి గ్రీన్ సిగ్నల్ రావడం జరిగిపోయాయని అనుకుంటున్నారు. ప్రస్తుతం పవన్ ఉన్న బిజీకి ఇప్పట్లో ఈ ఇద్దరి కలయికలో సినిమా సాధ్యమేనా అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిజానికి పవన్ – త్రివిక్రమ్ కాంబోలో 'కోబలి' అనే సినిమా చేయాలని అప్పుడెప్పుడో ప్లాన్ చేసుకున్నారు. అయితే ఎందుకో ఆ సినిమా సెట్స్ పైకి రాలేదు. మరి ఇప్పుడు డిస్కషన్ లోకి వచ్చింది ఆ ప్రాజెక్టా లేదా మారేదైనా కొత్త కథనా అనేది తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే.

## అపరిచితుడు రీమేక్ హీరోయిన్ ఖరారు.. డైరెక్టర్ అసలు ఆగట్లేదుగా!



ఇండస్ట్రీలో ఓవైపు తన సినిమా గురించి వివాదం నడుస్తుండగానే మరోవైపు నటినటుల ఎంపిక కొనసాగిస్తున్నాడు స్టార్ డైరెక్టర్ శంకర్. ఇటీవలే పదహారేళ్ల క్రితం తెరకెక్కించిన అపరిచితుడు హిందీ రీమేక్ ప్రకటించిన శంకర్.. ఆ మరుసటి రోజే నిర్మాత ఆస్కార్ రవిచంద్రన్ తో వివాదంలో చిక్కుకున్నాడు. ఇప్పటికే సినిమా కథ విషయంలో లీగల్ నోటిస్ అందుకున్న శంకర్.. అయినా సరే అనుకుంటూ అపరిచితుడు రీమేక్ పనులు కంటిన్యూ చేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో రన్వీర్ సింగ్ హీరోగా తెరకెక్కనున్న ఈ అపరిచితుడు రీమేక్ లో తాజాగా హీరోయిన్ పేరు ఖరారు చేసినట్లు సమాచారం. బాలీవుడ్ యంగ్ బ్యూటీ కియారా అద్వానీ.. ఈ రీమేక్ సినిమాలో రన్వీర్ తో జోడి కట్టనుంది. ఈ సినిమాకు సంబంధించి ఆల్రెడీ హీరోయిన్ కియారా సంతకం చేసిందని టాక్. ఇదిలా ఉండగా.. ఓవైపు వివాదం ఇంకా ముగియనే లేదు. డైరెక్టర్ శంకర్ మాత్రం ఏమి సంబంధం లేదన్నట్లుగా తన పని తాను చేసుకుంటూ పోతున్నాడు. అంటే సినిమా సినిమానే.. వివాదం వివాదమే అన్నట్లుగా శంకర్ తీరు కనిపిస్తుందని సినీవర్గాలలో చర్చలు నడుస్తున్నాయి. ఆస్కార్ రవిచంద్రన్ అపరిచితుడు రీమేక్ విషయంలో ఎలాగైనా నెగ్గాలనే ఉద్దేశంతో కోర్టు వైపు అడుగువేసే సూచనలు కనిపిస్తుండగా.. శంకర్ మాత్రం సినిమాకు కథ కథనం దర్శకత్వం నాదే కాబట్టి రీమేక్ హక్కులు నాకున్నాయని వాదిస్తున్నాడు. మరి ఈ లెక్కన ఎవరికి వారే సవాల్ అన్నట్లుగా పరిస్థితి కనిపిస్తుంది.


## 'కొరటాల - బన్నీ' ప్రాజెక్ట్ పై క్లారిటీ వచ్చింది కానీ..!



డైరెక్టర్ కొరటాల శివ – అల్లు అర్జున్ కాంబినేషన్ లో ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. అల్లు అరవింద్ సమర్పణలో యువసుధ బ్యానర్ పై మిక్కిలినేని సుధాకర్ నిర్మాతగా.. శాండీ – స్వాతి – నట్టి కో ప్రొడ్యూసర్స్ గా వ్యవహరిస్తారని వెల్లడించారు. ఈ చిత్రాన్ని 2022లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం బన్నీ చేస్తున్న 'పుష్ప' సినిమా షూటింగ్ పూర్తైన వెంటనే కొరటాల మూవీ సెట్స్ పైకి వెళ్తుందని అందరూ భావించారు. అయితే 'పుష్ప' షూటింగ్ లేట్ అవుతుండటంతో ముందుగా ఎన్టీఆర్ తో ఓ సినిమా చేయడానికి ఒప్పుకున్నాడు కొరటాల. దీంతో అసలు బన్నీ – కొరటాల సినిమా ఉంటుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో వీరి కాంబోలో సినిమా కచ్చితంగా ఉంటుందని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. అయితే ఇప్పుడు 'పుష్ప' తరువాత ఇదే సినిమా ఉంటుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటిస్తున్న 'పుష్ప' సినిమాని పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ – ముత్యంశెట్టి మీడియా సంస్థలు కలిసి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఆగస్ట్ 13న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు పరిస్థితులను బట్టి చూస్తే ఈ మూవీ అనుకున్న సమయానికి రాకపోవచ్చు. ఎప్పుడొచ్చినా 'పుష్ప' రిజల్ట్ ని బట్టి బన్నీ గేమ్ ఆఫ్ యాక్షన్ ప్లాన్ ఉండే అవకాశాలు ఉన్నాయి. 'పుష్ప'తో పాన్ ఇండియా రేంజ్ ని టార్గెట్ చేసిన బన్నీ.. ఆ తరువాత వచ్చే కథలు కూడా యూనివర్సల్ గానే ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బన్నీ కోసం కొరటాల రెడీ చేసిన స్టోరీ 'యువ' సినిమా తరహాలో స్టూడెంట్ పాలిటిక్స్ మీద ఉంటుందట. ఇది లోకల్ నేటివిటీతో ఉందని.. దాన్ని పాన్ ఇండియా స్టోరీగా తీసుకెళ్లాల్సిందిగా దర్శకుడికి బన్నీ సూచించాడట. ప్రస్తుతం వీరిద్దరు బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ పని పెండింగ్ లో పడింది. దీంతో 'పుష్ప' సినిమా తర్వాత కొరటాల శివ సినిమా ఉంటుందా లేదా అనే పుకార్లు ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపిస్తున్నాయి.

## 'ఆచార్య'లో అద్దిరిపోయే రెయిన్ ఫైట్.. వారిద్దరి మధ్యనే!

'ఆచార్య'లో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ టాకీ పార్ట్ కంప్లీట్ అయ్యిందనే వార్తలు వచ్చినప్పటికీ.. అద్దిరిపోయే యాక్షన్ సీక్వెన్స్ బాకీ ఉన్నట్టు సమాచారం. సిద్ధగా.. చెర్రీ చేసే ఫైట్ ను ప్రస్తుతం తెరకెక్కిస్తున్నారని యూనిట్ నుంచి రెస్పాన్స్ అద్దిరిపోతోందని అంటున్నారు. సినిమాల్లో వాన పాటలకు ఎంత క్రేజ్ ఉంటుందో.. రెయిన్ ఫైట్ కు కూడా అంతకు మించిన రేంజ్ ఉంటుంది. అందుకే.. ఈ సినిమాలో రెయిన్లో యాక్షన్ సీక్వెన్స్ కండక్ట్ చేస్తున్నాడట కొరటాల. ఈ ఫైట్ లో రామ్ చరణ్.. సోనూ సూద్ ను ఢీకొనబోతున్నట్టు సమాచారం. ఈ సినిమాలో సోనూ విలన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వీరిద్దరిపై సాలిడ్ యాక్షన్ ఫైట్ ను ప్లాన్ చేశాడట దర్శకుడు. మరి ఈ యాక్షన్ సీక్వెన్స్ ఏ రేంజ్ లో అలరిస్తాయో చూడాల్సి ఉంది. ఈ చిత్రంలో మెగాస్టార్ రామ్ చరణ్ ఇద్దరూ నక్సలైట్లుగా కనిపించబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ చేసిన లుక్ అదిరిపోయింది. ఇక లాహే లాహే అంటూ వచ్చిన ఫస్ట్ సింగిల్ కూడా అందరినీ అలరిస్తోంది. కాజల్ పూజా హెగ్డే హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మే 13న రిలీజ్ చేయడానికి ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. మరి కరోనా నేపథ్యంలో రిలీజ్ చేస్తారా? వాయిదా వేస్తారా? అన్నది చూడాల్సి ఉంది.



## 'బిగ్ బాస్' టైటిల్ విన్నర్ ఏమైపోయాడు..?



'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' చిత్రంతో హీరోగా పరిచయమయ్యాడు అభిజిత్. తొలి చిత్రంతోనే తన సహజమైన నటనతో అందరినీ ఆకట్టుకున్న అభిజిత్.. ఆ తర్వాత 'రామ్ లీల' 'మిర్చిలాంటి కుర్రాడు' వంటి సినిమాతో పలకరించాడు. ఈ క్రమంలో 'పెళ్లి గోల' వెబ్ సిరీస్ మూడు సీజన్స్ లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. మళ్ళీ వెండితెరపై కనిపించకుండా పోయిన అభిజిత్.. ఉన్నట్టుండి 'బిగ్ బాస్' రియాలిటీ షోతో బుల్లితెరపై దర్శనమిచ్చాడు. మిగతా కంటెంస్టెంట్స్ కంటే తెలివిగా ఆడి ప్రేక్షకులను మెప్పించి బిగ్ బాస్ తెలుగు సీజన్–4 టైటిల్ విన్నర్ గా నిలిచాడు. అయితే అభిజిత్ కి ఈ టైటిల్ వచ్చి నాలుగు నెలలవుతున్నా ఇంకా సైలెంటుగా ఉండటం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. 'బిగ్ బాస్' తెలుగు సీజన్–4 లో పాల్గొన కంటెస్టెంట్స్ అందరూ హౌస్ నుంచి బయటకు వచ్చాక ఏదొక విధంగా బిజీ అయిపోయారు. సోహైల్ – అఖిల్ హీరోలుగా సినిమాలు స్టార్ట్ అయ్యాయి. మోనల్ ఐటమ్ సాంగ్స్ తో ఆదరగొడుతోంది. ఇక దివి కూడా వరుస అవకాశాలతో బిజీ అయింది. అవినాష్ – అరియానా – మెహబూబ్ వంటి వారు టీవీ షోలతో యూట్యూబ్ ఛానల్స్ తో అలరిస్తున్నారు. అయితే టైటిల్ విన్నర్ అభిజిత్ మాత్రం ఇన్ని నెలలు గడిచినా ఇంకా ఏమీ సంపాదించలేకపోయాడు. అతడు సినిమాల్లోకి వస్తే చూడాలని ఉందని చాలా మంది అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇంతవరకు ఒక్క ప్రాజెక్ట్ గురించి కూడా అధికారిక ప్రకటన లేదు. నిజానికి 'బిగ్ బాస్' హౌస్ నుంచి వచ్చాక చిత్రనిర్మాతలు అభితో సినిమాలు చేయడానికి ముందుకొచ్చారు. కానీ అభిజిత్ మాత్రం పలు కారణాలు చెప్తూ తన దగ్గరకు వచ్చిన ప్రాజెక్ట్స్ ని రిజెక్ట్ చేసాడని తెలుస్తోంది. అభిజిత్ మెయిన్ హీరోగా మాత్రమే చేయాలని డిసైడై సెకండ్ హీరో ఛాన్సులు.. వెబ్ సిరీస్ లు వదులుకుంటున్నాడని టాక్ వినిపిస్తోంది. అయితే అక్కినేని నాగార్జున హోమ్ బ్యానర్ లో అభిజిత్ తో సినిమా చేయనున్నాడని ఆ మధ్య వార్తలు వినిపించాయి. కానీ ఇప్పటివరకైతే దీని గురించి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. మరి త్వరలోనే అభిజిత్ కి మంచి ఆఫర్ వచ్చి హీరోగా నిరూపించుకుంటాడేమో చూడాలి.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com